
మరంపల్లి మండల మరియు పరిసర ప్రాంత ప్రజలకు
విజయదశమి శుభాకాంక్షలు
డాక్టర్ : గుంటి పిచ్చయ్య


స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజలకు
సద్దుల బతుకమ్మ మరియు దసరా
శుభాకాంక్షలు
సింగపురం ఇందిర
టి.పి.సి.సి ప్రధాన కార్యదర్శి &
ఘన్‌పూర్(స్టే) నియోజకవర్గ ఇంఛార్జ్


బతుకమ్మ సంబరాలు
వర్ధన్నపేట నియోజకవర్గ ప్రజలకు
తెలంగాణ ఆడపడుచులందరికి
సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు
కొడగాని రాజేష్ ఖన్నా


PRAVEEN DESIGHNS
6309322906
పూజించి, ప్రకృతిని ఆరాధించే
తెలంగాణ ఆడబిడ్డల పూలపండుగ..
మన బతుకమ్మ వేడుక, తెలంగాణ ఆడబిడ్డలందరికీ
సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు
పోనుగోటి భాస్కర్ రావు
చెన్నారం గ్రామ మాజీ సర్పంచ్

తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
10 అక్టోబర్ 2024
సంపుటి : 02
సంచిక : 120
పేజీలు : 12
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



## గ్రూప్-1 మెయిన్స్
### షెడ్యూల్ విడుదల

- 21 నుంచి 27 వరకు మెయిన్ పరీక్షలు
- మధ్యాహ్నం 2 నుంచి 5 వరకు నిర్వహణ

హైదరాబాద్,
తెలంగాణలో 'గ్రూప్-1' మెయిన్స్ పరీక్షల షెడ్యూల్‌ను తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ప్రకటించింది. అక్టోబరు 21 నుంచి 27వరకు గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలు నిర్వహించ నున్నారు. ఆయాతేదీల్లో మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పరీక్షలు జరుగ నున్నాయి. అయితే మధ్యాహ్నం 12:30 నుంచే అభ్యర్థులను పరీక్ష కేంద్రంలోకి అనుమతించనున్నారు.

-మిగతా 2 లో



# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

- వారిని తీర్చి దిద్దే బాధ్యత టీచర్లుగా మీపైనే ఉంది
- సమాజంలో బడులే కీలక భూమిక పోషించాలి
- కొరివి దయ్యాన్ని నమ్ముకోవడం వల్లనే ఉద్యోగాలు రాలే
- ప్రభుత్వ పాఠశాలల పనితీరు మెరుగు పర్చేలా చర్యలు
- డీఎస్సీ నియాక పత్రాల అందచేతలో సీఎం రేవంత్

హైదరాబాద్,
సమర్థులైన పౌరులను తీర్చిదిద్దే బాధ్యత కొత్తగా ఉద్యోగాల్లో చేరుతున్న టీచర్లపైనే ఉందని, పాఠశాలలు అందుకు వేదిక కావాలని సిఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మీకు వచ్చిన ఈ బాధ్యతను సమర్థంగా ఉపయోగించి సమాజానికి మంచి పౌరులను అందించాలన్నారు.

-మిగతా 2 లో







## నేడు నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు


- భారీగా ఏర్పాట్లు చేసిన రాష్ట్ర ప్రభుత్వం
- ట్రాఫిక్ ఆంక్షలు విధించిన నగర పోలీసులు

హైదరాబాద్,
నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలను వైభవంగా నిర్వహించాని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఏర్పాట్లు చేసింది. గురువారం

-మిగతా 2 లో

# కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

- హర్యానా ఫలితాలపై వక్రభాష్యాలు
- హిందువులను విభజించాలని చూస్తోంది
- ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నారు
- మండిపడ్డ ప్రధాని మోడీ



ముంబయి
సమాజంలో కాంగ్రెస్ విష బీజాలు నాటుతూ.. హిందువులను విభజించాలని చూస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై

-మిగతా 2లో



## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

- దానినే విస్మరించిన గత ప్రభుత్వం
- డీఎస్సీని అడ్డుకునేందుకు అనేక యత్నాలు
- ఎల్బీ స్టేడియం కార్యక్రమంలో భట్టి

హైదరాబాద్,
కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం జరిగిందని.. అయినా, గత ప్రభుత్వం ఉద్యోగాల భర్తీపై ఎలాంటి చర్య తీసుకోలేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క విమర్శించారు. దశాబ్ద కాలం డీఎస్సీ గురించి ఆలోచన చేయలేదని ఆక్షేపించారు. పేదలకు నాణ్యమైన విద్య అందించా లనే తపనతోనే టీచర్ పోస్టులు భర్తీ చేసినట్లు తెలిపారు. పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపరిచేందుకు ప్రత్యేక చొరవ తీసుకున్నామన్నారు. ప్రతిపక్షం

-మిగతా 2 లో



## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

- ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజన కింద ఫోర్టిఫైడ్ రైస్
- లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధి
- కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం

న్యూఢిల్లీ,
పేదల కోసం కేంద్ర ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. ఢిల్లీలో సమావేశమైన కేంద్ర మంత్రి వర్గం

-మిగతా 2లో



## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం
### ఏకసభ్య కమిషన్ ఏర్పాటుకు సీఎం ఆదేశం

హైదరాబాద్,
తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు కోసం 60 రోజుల్లో నివేదిక ఇచ్చేలా ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆ నివేదిక వచ్చాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని నిర్ణయించారు. 2011 జనాభా లెక్కలను ప్రాతిపదికగా తీసుకోవాలని సీఎం సూచించారు. 24గంటల్లో


-మిగతా 2లో

## పండగ పండగా లేకుండా పోయింది

- యూపిలోనే అనుకుంటే..తెలంగాణలోనూ బుల్డోజర్లు
- రేవంత్ సర్కార్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్,
రాష్ట్రంలో బతుకమ్మ బతుకమ్మ లాగా లేదు.. దసరా దసరా లాగా లేదు.. ఈ పండుగల వేళ బుల్డోజర్లతో భయానక వాతావరణం సృష్టించారని రేవంత్ రెడ్డి సర్కార్‌పై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు. ఇప్పుడు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉంటే ఇప్పటికే రైతుల ఖాతాల్లోకి పైసలు, ఆడబిడ్డలకు

-మిగతా 2 లో



తరంగాలు Tharangalu Daily News Paper

# సమాజానికి సమర్థులైన పౌరులను అందించండి

(మొదటి తరువాయి)

కెసిఆర్ ఇంట్లో ఉద్యోగాలు ఊడగొట్టడం వల్లనే ఇవాళ తెలంగాణలో కొలువుల జాతర సాగుతోందన్నారు. డీఎస్సీ విజేతలను చూస్తే దసరా పండుగ ముందే వచ్చినట్లు అనిపిస్తోందని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. టీచర్లే తెలంగాణ వారధులు.. నిర్మాతలని, పేద విద్యార్థులను ఉత్తమంగా తీర్చిదిద్దే బాధ్యత వారిపైనే ఉందని తెలిపారు. హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో డీఎస్సీ విజేతలకు ఉద్యోగ నియామక పత్రాలను సిఎం రేవంత్ స్వయంగా అందజేసారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ మాట్లాడుతూ కొత్త టీచర్లకు కీలక సూచనలు చేశారు. తెలంగాణలో 30వేల పాఠశాలలు ఉంటే.. 24లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటు యాజమాన్యంలో 10 వేల పాఠశాలలు ఉంటే 34లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారు. ప్రైవేటులో మీకంటే ఎక్కువ చదువుకున్నవారు, మీకన్నా గొప్ప వ్యక్తులు, అనుభవం ఉన్నవారు బోధిస్తున్నారా? అని ప్రశ్నించారు. ప్రభుత్వ బడికి వెళ్లడమంటేనే గ్రామాల్లో సైతం నామోషీగా భావిస్తున్నారు. ఉపాధి హామీ కూలికి పోయిన వారు కూడా తాము తిన్నా తినకపోయినా, పుస్తెలు అమ్మి అయినా తమ పిల్లలను ప్రైవేటు బడి, కాన్వెంట్‌కు పంపాలనుకుంటున్నారు. ప్రభుత్వ పాఠశాలకు పంపాలంటే.. ఎందుకు ఇబ్బందిపడుతున్నారో ఆలోచించండి. మీకు ఏ సమస్య ఉన్నా పరిష్కరించే బాధ్యత నేను తీసుకుంటా.. కానీ, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు మీరు కృషిచేయండని సూచించారు. నిరుపేదలు బంగారం అమ్మి ప్రైవేటు పాఠశాలలకు పిల్లల్ని పంపే పరిస్థితి మారాలని సీఎం రేవంత్ రెడ్డి ఆకాంక్షించారు. కొత్తగా నియమితులైన ప్రభుత్వ ఉపాధ్యాయులే ఈ పరిస్థితికి కారణాలను అన్వేషించాలన్నారు. తెలంగాణ బిడ్డలకు నాణ్యమైన విద్యనందించడంతో పాటు వారిని భవిష్యత్తులో డాక్టర్లుగా, లాయర్లు, ఇంజినీర్లు, సైంటిస్టులు, ఐఏఎస్, ఐపీఎస్‌లు, ప్రజాప్రతినిధులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత మీదే. నేను ప్రభుత్వ బడిలో చదువుకున్నా.. సీఎం అయ్యాను. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, కేశవరావు, కోదండరాం వంటి ఎందరో ప్రభుత్వ బడిలోనే చదివారు. కార్పొరేట్ బడిలో చదువుకోలేదు. మీలాంటి టీచర్లు చెప్పిన చదువుతోనే ఈ స్థాయికి వచ్చాం. జాతి నిర్మాతలను తీర్చిదిద్దిన క్షేత్రం ప్రభుత్వ బడి. స్కూళ్లలో అన్ని వసతులూ కల్పించేందుకు కృషిచేస్తున్నాం. అన్ని నియోజకవర్గాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు ప్రారంభిస్తున్నాం. ఈ నెల 11న ఇంటిగ్రేటెడ్ స్కూళ్లకు శ్రీకారం చుడుతున్నాం. విద్యకు బ్జడెట్‌లో రూ.25వేల కోట్లు కేటాయించాం. ఐటీఐలను అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్లుగా ఆధునీకరిస్తున్నాం అని అన్నారు. ప్రత్యేక తెలంగాణ కోసం నిరుద్యోగులు ఆత్మబలిదానాలు చేసుకున్నారు. రెండుసార్లు కోరి కొలివి దెయ్యాన్ని తెచ్చుకున్నట్లుగా బీఆర్ఎస్‌కు అధికారం ఇచ్చాం. ప్రత్యేక తెలంగాణలో ఉద్యోగాలు భర్తీ అవుతాయని అందరూ ఆశించినా.. తెలంగాణ వచ్చిన మూడేళ్లకు డీఎస్సీ నోటిఫికేషన్ ఇచ్చారు. గతంలో నోటిఫికేషన్ ఇచ్చిన రెండేళ్లకు నియామక పక్రియ పూర్తి చేశారు. గత ప్రభుత్వం నిరుద్యోగుల సమస్యలు తీర్చలేదు. యువతకు ఉద్యోగాలు రావాలంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత ఉద్యోగాలు ఊడాలని గతంలో చెప్పాను. కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని నిరుద్యోగులు బాధ్యత తీసుకున్నారు. 90 రోజుల్లో 30వేల కొలువులు భర్తీ చేసి నియామక పత్రాలు అందజేశాం. 65 రోజుల్లో డీఎస్సీ నియామక పక్రియ పూర్తి చేశాం అని వివరించారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో ప్రభుత్వ బడుల పాత్ర కీలకం. డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవాలని కొరివి దెయ్యాలు యత్నించాయి. కేసులు వేసి డీఎస్సీ నోటిఫికేషన్ అడ్డుకోవడానికి కుట్రలు చేశారు. రాష్ట్ర పునర్నిర్మాణంలో భవిష్యత్తు తరాలకు టీచర్లు ఆదర్శంగా మారబోతున్నారు. డీఎస్సీ విజేతల సంతోషాన్ని చూసి కొందరు కళ్లల్లో కారం పెట్టుకొంటారు. ఎంపీగా కవిత ఓడిపోగానే కేసీఆర్ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. పేదల గురించి ఆలోచించలేదు గానీ.. కుమార్తెకు మాత్రం 6 నెలల్లో ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. నాలుగు కోట్ల జనాభా ఉన్న దక్షిణ కొరియాకు ఒలింపిక్స్‌లో 32 పతకాలు వస్తే.. 140 కోట్ల జనాభా ఉన్న భారత్‌కు ఆ తరహాలో ఒలింపిక్స్‌లో ఎందుకు పతకాలు రాలేదు? తెలంగాణ యువత మత్తుకు బానిసలయ్యారు. వ్యసనాలకు బానిసలై.. యువత తప్పుదోవ పడుతున్నారు. 2028 ఒలింపిక్స్‌లో తెలంగాణ అ÷-లథెట్లకు బంగారు పతకాలు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్క, పొన్నం ప్రభాకర్, సిఎస్ శాంతికుమారి, ఆచార్య కోదండరామ్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌వన్నీ విభజన రాజకీయాలు

(మొదటి తరువాయి)

విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్ తీరును విమర్శిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ముస్లింలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్నా రని దుయ్యబట్టారు. హరియాణా ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయాన్ని ప్రస్తావిస్తూ, అక్కడ కాంగ్రెస్ చేసిన కుట్రలన్నీ విఫలమయ్యాయని అన్నారు. మహారాష్ట్రలో రూ.7,600 కోట్ల విలువైన వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. హరియాణా ఎన్నికల్లో భాజపా చారిత్రాత్మక విజయం దేశ ప్రజల ఆలోచనను తెలియజేస్తోందని అన్నారు. రాష్ట్రంలో ఉన్న ఆదివాసీలు, ఇతర వెనుకబడిన తరగతులు, దళితులు భాజపాకు అండగా నిలిచారని పేర్కొన్నారు. కాంగ్రెస్ తమ రిజర్వేషన్లను లాక్కొని తమను ఓటు బ్యాంకుగా వాడుకుంటోందని దళితులు గ్రహించారు. దేశంలోని రైతులను కూడా కాంగ్రెస్ తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసింది. కానీ, తమకు కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ) ఎవరు ఇచ్చారో హరియాణా రైతులకు తెలుసు కాబట్టే వారు భాజపాను గెలిపించారు. ప్రజలు కాంగ్రెస్‌కు సరైన గుణపాఠం చెప్పారని మోదీ అన్నారు. హరియాణాలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలనే ఉద్దేశంతో ప్రజల్లో తమను తప్పుగా చూపించడానికి ఎన్నో కథనాలు రచించి.. ద్వేషపూరిత రాజకీయాలకు పాల్పడిందని ఆరోపించారు. సమాజాన్ని నాశనం చేయడానికి పూనుకున్న ఈ శక్తులన్నింటికీ రాబోయే ఎన్నికల్లో మహారాష్ట్ర ప్రజలు తగిన సమాధానం ఇస్తారని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే ప్రజలు భాజపా-మహాయుతి ప్రభుత్వానికి ఓటు వేయాలని కోరారు. అయితే ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేత పవన్ ఖేడా ఖండించారు. ప్రధాని రాజకీయ ప్రసంగాల కోసం ప్రభుత్వ కార్యక్రమాలను ఎందుకు ఉపయోగించుకుంటున్నారని ప్రశ్నించారు. ఇలాంటి ప్రసంగాల కోసం ప్రజల డబ్బును దుర్వినియోగం చేయకుండా భాజపా సొంత సొమ్ముతో వేదికలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

## కొలువుల కోసమే ప్రత్యేక తెలంగాణ పోరాటం

(మొదటి తరువాయి)

డీఎస్సీపై ఎన్ని కుటిల ప్రయత్నాలు చేసినా, ఆటంకాలు సృష్టించినా అనుకున్న సమయానికి డీఎస్సీ పక్రియను పూర్తి చేశామన్నారు. హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో టీచర్లకు ఉద్యోగ నియామక పత్రాలు అందజేత కార్యక్రమంలో భట్టి మాట్లాడారు. ఏళ్ల తరబడి పదోన్నతులు, బదిలీల్లేక టీచర్లు ఇబ్బందులు పడ్డారు. మా ప్రభుత్వం రాగానే టీచర్ల పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసింది. డీఎస్సీపై ప్రతిపక్షం చాలా కుటిల ప్రయత్నాలు చేసింది. అయినా.. డీఎస్సీ పక్రియ ఆగలేదని అన్నారు. మరోవైపు, రాష్ట్రంలో 10వేల మందికి పైగా అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరిలో 11,062 పోస్టుల భర్తీకి ప్రభుత్వం శ్రీకారం చుట్టిన విషయం తెలిసిందే. కేవలం ఏడు నెలల్లోనే మెగా డీఎస్సీ పక్రియను రేవంత్ సర్కార్ పూర్తి చేసింది. డీఎస్సీ పరీక్షలకు 2.46లక్షల మంది అభ్యర్థులు హాజరయ్యారు. బ్యాక్‌లాగ్ పోస్టులు మిగిలిపోకుండా మొత్తం పక్రియను ప్రభుత్వం పూర్తి చేసింది. మొత్తం 2,515 స్కూల్ అసిస్టెంట్లు, 685 భాషా పండితులు, 6277 ఎస్జీటీ, 145 పీఈటీ, 103 స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులు, 281 ఎస్జీటీ స్పెషల్ ఎడ్యుకేషన్ పోస్టులను భర్తీ చేశారు. అత్యధికంగా హైదరాబాద్ జిల్లా నుంచి 761మంది, అత్యల్పంగా పెద్దపల్లి జిల్లా నుంచి 82మందినియామక పత్రాలు అందుకోనున్నారు. కోర్టు కేసులు, ఇతర సమస్యలతో 1056 పోస్టుల భర్తీ పక్రియ పెండింగ్‌లో ఉందని వివరించారు. తమ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామని అన్నారు.

## ఎస్సీ వర్గీకరణ అమలుకు నిర్ణయం

(మొదటి తరువాయి)

ఆదేశించారు. నిర్ణీత గడువులోగా ఏకసభ్య కమిషన్ నివేదిక సమర్పించాలని సూచించారు. సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణపై గత కొంత కాలంగా రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. దీనిపై ఇప్పటికే మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి నేతృత్వంలో క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేసింది. వివిధ అంశాలపై చర్చించిన క్యాబినెట్ సబ్ కమిటీ.. నాలుగోసారి సమావేశమై ఎస్సీ వర్గీకరణ అమలు కోసం ఏకసభ్య న్యాయ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి సిఫారసు చేసింది. ఈ నేపథ్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి, క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, ఇతర అధికారులు సమావేశమై చర్చించి ఏకసభ్య కమిషన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. కేబినెట్ సబ్ కమిటీ సూచనల ఆధారంగా ముందుకు వెళ్లాలని ఆదేశించారు. ఎస్సీ వర్గీకరణపై 60 రోజుల్లో వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. వన్ మెన్ కమిషన్ రిపోర్ట్ సమర్పించాకే కొత్త ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

# పండగ పండగా లేకుండా పోయింది

(మొదటి తరువాయి)

బతుకమ్మ చీరలు వచ్చేవి. ఈ సారి పండుగ పండుగ మాదిరిగా లేకుండా పోయింది. రాష్ట్రంలో పండుగ జరుపుకునే పరిస్థితి లేకుండా భయానక వాతావారణం సృష్టించారు. వరంగల్‌లో ఓ ఎమ్మార్వో బతుకమ్మ ఘాట్ చూసేందుకు వెళితే ఇళ్లు కూలగొట్టేందుకు వచ్చారనుకొని వాళ్లను స్థానికులు తరమికొట్టారు. అలా ఉంది రాష్ట్రంలో పరిస్థితి అని కేటీఆర్ తెలిపారు. యూపీలోనే బుల్డోజర్ సీఎం ఉన్నాడుకున్నాం. కానీ మన తెలంగాణలో కూడా ఇప్పుడు అలాంటి బుల్డోజర్ సంస్కృతిని తీసుకొచ్చారు.



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ఆఘాయిత్యాలను చూసి ప్రతి ఒక్కరూ కేసీఆర్‌ను తలచుకుంటున్నారు. అరచేతిలో వైకుంఠం చూపించి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. కానీ పది నెలల వాళ్ల పాలనలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. డిసెంబర్ 9 సోనియా గాంధీ బర్త్ డే రోజునే 2 లక్షలు రుణమాఫీ చేస్తామని రాహుల్ గాంధీ స్వయంగా హామీ ఇచ్చారు. కానీ ఆ హామీ అమలు కాలేదని కేటీఆర్ గుర్తు చేశారు.

## గ్రూప్-1 మెయిన్స్ షెడ్యూల్ విడుదల

(మొదటి తరువాయి)

మధ్యాహ్నం1.30 తర్వాత అభ్యర్థులను పరీక్షా కేంద్రంలోకి ఎట్టిపరిస్థితుల్లోనూ అనుమతించరు. గ్రూప్-1 మెయిన్స్ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లను అక్టోబరు 14 నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచనున్నారు. అభ్యర్థులు హాల్‌టికెట్‌లో పొందుపరిచిన అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుంది. రాష్ట్రంలో 563 గ్రూప్-1 పోస్టుల భర్తీకి 4.03 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తులు చేసుకున్నారు. జూన్ 9న గ్రూప్ 1 ప్రిలిమ్స్ పరీక్షను నిర్వహించిన సంగతి తెలిసిందే. ఈ ఎగ్జామ్ కు మొత్తం 3.02 లక్షల మందికిపైగా అభ్యర్థులు హాజరయ్యారు. ఈ పరీక్ష ఫలితాలను జులై 7న విడుదల చేశారు. ఇందులో 31,382 మంది అభ్యర్థులు గ్రూప్-1 మెయిన్స్‌కు అర్హత సాధించారు. వీరికి అక్టోబరు 21 నుంచి మెయిన్స్ పరీక్షలు నిర్వహించనున్నారు. గ్రూప్-1 మెయిన్స్‌లో మొత్తం 6 పేపర్లు ఉంటాయి. ప్రతీ పేపర్‌ను 150 మార్కులకు నిర్వహిస్తారు. పరీక్ష సమయం 3 గంటలు. మెయిన్ పరీక్షలను ప్రతీ రోజు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 వరకు నిర్వహిస్తారు. మెయిన్ పరీక్షలో జనరల్ ఇంగ్లిష్ తప్ప మిగిలిన పేపర్లను అభ్యర్థులు ఎంచుకున్న భాషల్లో రాయాలి. గ్రూప్-1 మెయిన్స్ లో మొత్తం 06 పేపర్లు ఉంటాయి. వీటిని అభ్యర్థి ముందుగా ఎంచుకున్న మాధ్యమంలోనే రాయాల్సి ఉంటుంది. పేపర్‌లో కొంత భాగాన్ని ఇతర భాషలో రాయడానికి అభ్యర్థికి అనుమతి లేదు.

## నేడు నగరంలో సద్దుల బతుకమ్మ వేడుకలు

(మొదటి తరువాయి)

సాయంత్రం ట్యాంక్‌బండ్‌పై సద్దుల బతుకమ్మ వేడుకలను నిర్వహించనున్నారు. బాణాసంచా కాల్పులు, లేజర్ షోలు ప్రత్యేక ఆకర్శణగా నిలవనున్నాయి. ఈ సందర్భంగా గురువారం నాడు నగరంలో ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసులు వెల్లడించారు. బతుకమ్మ ఉత్సవాల నేపథ్యంలో అమరవీరుల స్మారకస్థూపం నుంచి అప్పర్ ట్యాంక్ బండ్‌లోని బతుకమ్మ ఘాట్ వరకూ ట్రాఫిక్ ఆంక్షలు ఉంటాయని ఓ ప్రకటనలో వెల్లడించారు. గురువారం రోజు సాయంత్రం 4గంటల నుంచి రాత్రి 11గంటల వరకూ ఆంక్షలు అమలులో ఉంటాయని చెప్పారు. ఈ ప్రాంతాల గుండా వెళ్లే ప్రయాణికులు ఇతర మార్గాలను చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆంక్షలు ఉన్న ప్రాంతాలు, దారి మళ్లింపు గురించి వెల్లడించారు. ఇక్బాల్ మినార్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వాహనాలను తెలుగు తల్లి వైపు మళ్లించనున్నారు. రాణిగంజ్ నుంచి ఖుశీఖీ మార్గ్ వైపు వచ్చే వాహనదారులను నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద మినిస్టర్ రోడ్ వైపునకు మళ్లిస్తారు. మినిస్టర్ రోడ్ నుంచి నెలకెస్ రోడ్ వైపు వచ్చే వారిని నల్లగుట్ట క్రాస్ రోడ్ వద్ద రాణిగంజ్ వైపు మళ్లిస్తారు. లిబర్టీ నుంచి ఎగువ ట్యాంక్ బండ్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను పాత అంబేద్కర్ విగ్రహం వద్ద ఇక్బాల్ మినార్ వైపు మళ్లిస్తారు. సికింద్రాబాద్ నుంచి అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే ట్రాఫిక్‌ను కర్బలా మైదాన్ వద్ద బైబిల్ హౌస్ వైపునకు మళ్లిస్తారు. ధోబీ ఘాట్ నుంచి చిల్డ్రన్స్ పార్క్/అప్పర్ ట్యాంక్ బండ్ వైపు వచ్చే వారిని డీబీఆర్ మిల్స్ వద్ద కవాడిగూడ క్రాస్ రోడ్ వైపునకు పంపిస్తారు. డీబీఆర్ మిల్స్ నుంచి వచ్చే ప్రయాణికులను కవాడిగూడ క్రాస్ రోడ్ వద్ద జబ్బార్ కాంప్లెక్స్, సీజీవో టవర్స్ వైపు మళ్లించనున్నారు. సెయిలింగ్ క్లబ్ వైపు వెళ్లాలనుకునే సీజీవో టవర్స్ నుంచి వచ్చే వాహనదారులను కవాడిగూడ క్రాస్ రోడ్ వద్ద డీబీఆర్ మిల్స్, జబ్బార్ కాంప్లెక్స్ వైపు మళ్లిస్తారు. . దయచేసి గురువారం జరిగే వేడుకలకు వాహనదారులు, ప్రయాణికులు సహకరించాలని నగర ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

## 2028 డిసెంబర్ వరకు ఉచిత బియ్యం పంపిణీ

(మొదటి తరువాయి)

ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్నయోజనతో పాటు ఇతర సంక్షేమ పథకాల కింద ఇక నుంచి ఫోర్టిఫైడ్ బియ్యాన్ని మాత్రమే పంపిణీ చేయాలని నిర్ణయించింది. గరీబ్ కల్యాణ్ యోజన పథకాన్ని 2028 డిసెంబర్ వరకు పొడిగించారు. అంటే అప్పటి వరకూ పేదలకు ఉచితంగా ఫోర్టిఫైడ్ బియ్యం సరఫరా చేస్తారు. కేంద్రం వందశాతం నిధులతో పోషకాహారం అందించేందుకు వీటిని సరఫరా చేయాలని నిర్ణయించారు. 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ప్రధాని నరేంద్ర దేశ ప్రజలందరికీ పౌష్టికాహార హామీ ఇచ్చారు. ఈ మేరకు ఈ నిర్ణయం తీసుకున్నారు. దేశవ్యాప్తంగా ఆహార భద్రతలో భాగంగా ఉచితంగా బియ్యం/ఆహారధాన్యాలు అందించేందుకు ఉద్దేశించిన ప్రధానమంత్రి గరీబ్ కల్యాణ్ అన్న యోజనతోపాటు సంబంధిత పథకాలను కేంద్రం పొడిగించింది. 2028 డిసెంబరు వరకు ఉచిత బియ్యం పంపిణీ పథకాలకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటి కోసం రూ. 17,082 కోట్లు ఖర్చు చేయనున్నట్లు కేంద్రం తెలిపింది. రాబోయే పండగల సీజన్‌ను దృష్టిలో ఉంచుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రివర్గం ఈ మేరకు కీలక నిర్ణయం తీసుకుంది. లోథాల్‌లో 'నేషనల్ మారిటైమ్ హెరిటేజ్ కాంప్లెక్స్' అభివృద్ధికి కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాజస్థాన్, పంజాబ్ సరిహద్దుల్లో రూ.4,406 కోట్లతో 2280 కి.మీ మేర రోడ్ల నిర్మాణానికి అంగీకరించింది. దేశంలో రక్తహీనత, సూక్ష్మపోషకాల లోపాలను అరికట్టేందుకు అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో ప్రధానమంత్రి పోషణ్ అనే పథకం అమల్లో ఉంది. సాధారణ బియ్యంలో పోషకాలను జోడిస్తే ఫోర్టి÷డ్ రైస్ అవుతుంది. పోషక విలువలు పెంచేందుకు కృత్రిమ విటమిన్లు, సప్లిమెంట్లు కలపడాన్నే ఫార్టి÷డ్ రైస్‌గా చెప్పుకోవచ్చు. ఆహారాన్ని బలవర్ధకం చేయడమే లక్ష్యం. బియ్యం, ఇతర ఆహార ధాన్యాలలో ఫార్టి÷డ్ రైస్ కెన్నెల్స్ కలిపి సరఫరా చేయడం ద్వారా పోషకాహార లోపాన్ని నివారిస్తామని కేంద్రం ఇప్పటికే తెలిపింది. కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నారు. బియ్యాన్ని పిండిగా మార్చి దానికి ఐరన్, జింక్, ఫోలిక్ యాసిడ్, విటమిన్ బి-12 వంటి విటమిన్లు, పోషకాలను కలిపి అనంతరం ఆ పిండిని కెన్నెల్స్‌గా మార్చేస్తారు. ఇలా తయారు చేసే పరిశ్రమలు దేశవ్యాప్తంగా పరిమితంగా ఉ?నాయి. ఆయా పరిశ్రమల నుంచి మిల్లర్లకు కేంద్రం ఈ ఫోర్టిఫైడ్ రైస్ కెన్నెల్స్ సరఫరా చేస్తుంది. ప్రతి క్వింటాలు బియ్యానికి 1 కిలో ఫార్టి÷డ్ రైస్ కెన్నెల్స్ కలిసేలా ఇప్పటికే ప్రత్యేక యంత్రాలు కూడా ఉన్నాయి. అంగన్వాడీ, మధ్యాహ్న భోజనం, ప్రజాపంపిణీ బియ్యం.. ఇలా దశలవారీగా అన్ని సంక్షేమ పథకాల ద్వారా బలవర్ధక ఆహారం సరఫరా చేయాలని కేంద్రం పట్టుదలగా ఉంది. రాజస్థాన్, పంజాబ్ దేశ సరిహద్దు ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణానికి రూ.4,406కోట్లు కేటాయించారు. 2,208 కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. పాకిస్థాన్‌తో సరిహద్దు కలిగిన ప్రాంతాల్లో సరిహద్దు గ్రామాలకు కనెక్టివిటీ పెంచుతారు. హైవేతో అనుసంధానం చేయడం ద్వారా సరిహద్దు గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేస్తారు.

# కమ్యూనిస్టులు భవిష్యత్ తరాలకు మార్గదర్శకులు...







**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
కమ్యూనిస్టులకు తగ్గే గొప్ప గౌరవం వారి త్యాగాలను భవిష్యత్తురాలకు అందించడంసిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ ధీప్లా నాయక్ సంతాప సభలో మాజీ శాసనసభ్యులు జూలకంటి రంగారెడ్డి ఈ సమాజంలో పేద ప్రజానీకం కోసం పనిచేసి పేద ప్రజల హక్కుల కోసం పోరాడి కడవరకు ఎర్రజెండా బిడ్డగా బతికినటువంటి కమ్యూనిస్టు బిడ్డలకు దక్కే గొప్ప గౌరవము వారిని స్మరించుకోవడం అని అది ఒక కమ్యూనిస్టు బిడ్డలకే దక్కే గొప్ప గౌరవం అని వారు పేర్కొన్నారు. మిర్యాలగూడ మండలం ఐలాపురం గ్రామంలో సిపిఎం సీనియర్ నాయకులు కామ్రేడ్ బనావత్ దీప్లా నాయక్ సంతాప సభ బుధవారం నిర్వహించడం జరిగింది. ఈసంతాప సభకు ముఖ్యఅతిథిగా మాజీ శాసనసభ్యులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పాల్గొని మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కామ్రేడ్ దీప్లా నాయక్ ఐలాపురం గ్రామంలో పేద ప్రజలకు హక్కుల కోసం పోరాడారని ఐలాపురం గ్రామంలో భూమి పోరాటంలో ముఖ్యపాత్ర పోషించారని వారు పేర్కొన్నారు. గత పాలకుల అవలంబిస్తున్నటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులందరి సమీకరించి వారి హక్కుల కోసం పోరాడినటువంటి గొప్ప వ్యక్తి వారు కొనియాడారు. అటువంటి అమరవీరుల ఆశయ సాధన కోసం నేటితరం ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజానీకం మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీ నీడలో కార్మికుల కోసం, కర్షకుల కోసం, బడుగు బలహీన వర్గాల వారి కోసం పని చేయాలని వారు పిలుపునిచ్చారు. భారతదేశ రాజకీయాలలో కమ్యూనిస్టు పార్టీలో నిలబడి కమ్యూనిస్టు పార్టీలో ఉంటూ పేద ప్రజలకు కోసం పనిచేసే వారికి ప్రతి సంవత్సరం వాళ్ళు చేసినటువంటి పోరాటాలు వాళ్ళు త్యాగాలను స్మరించుకొని భవిష్యత్ తరాలకు తెలియజేయడం కోసం సంతాపసభలు వర్ధంతి సభలు నిర్వహిస్తుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్,సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి రవి నాయక్,జిల్లా నాయకులు రాగిరెడ్డి మంగారెడ్డి. సిపిఎం సీనియర్ నాయకులు పగిడోజు రామ్మూర్తి,బద్యానాయక్, హనుమా నాయక్, సిపిఐ రాష్ట్ర నాయకులు దత్తు నాయక్,ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, వేణుధర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి ,నాగేశ్వరరావు, శాఖ కార్యదర్శి కృష్ణ సహయకార దర్శి శ్రీను, రఘు,మరియు వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

## పట్నం మహేందర్ రెడ్డి తో
# కొలను హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి బుధవారం తెలంగాణ రాష్ట్ర శాసమండలి చీఫ్ విప్ గా పదవి బాధ్యతలు తీసుకుంటున్న సందర్భంగా ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు ధమ్మని శ్రావణ్ కుమార్, అవిజే.జేమ్స్ , సిద్ధనోళ్ల సంజీవరెడ్డి, ఎన్.ఎం.సి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# టీ.టీ.డీ చతుర్వేద స్వాముల ఆశీర్వాదం అందుకున్న రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్ ఒక్షిత్ ఎంక్లేవ్.....నాలుగు వేదములచే తిరుమల తిరుపతి దేవస్థానం నుండి వచ్చిన స్వామివార్లు... బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి,నిజాంపేట్ కార్పొరేటర్ సుబ్బారావు తదితర నాయకులకి ఆశీర్వచనాలు అందించారు.

## పి ఇ టి గా సెలెక్ట్ అయిన
# డాక్టర్ సముద్రాల సోమనర్సయ్య

**తరంగాలు ప్రతినిధి జఫర్గడ్ :**



ప్రభుత్వ ఉద్యోగం 2017 గురుకుల పి ఇ టి వచ్చినందుకు తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు స్నేహితులు ఆనందం వ్యక్తం చేశారు. చిన్నప్పటి నుండి క్రీడల పై ఎంతో మక్కువ తో, ఎంతో ఇష్టంతో క్రీడలు ఆడేవారు. ఆటలు అంటే ఎంతో ఇష్టం ఉండడంతో అతని యొక్క గురువు డాక్టర్ వై కళ్యాణ్ కుమార్ ఫిజికల్ డైరెక్టర్ సూచన మేరకు అతని యొక్క మార్గదర్శాలలో నడుస్తూ గురువు సూచన మేరకు బీపీఇడి, ఎంపి ఇడి ,పీహెచ్డీ కూడా కంప్లీట్ చేసి నాడు .ఒకటవ తరగతి నుండి పదవ తరగతి వరకు స్థానిక పాఠశాలలో చదివి. ఇంటర్మీడియట్ కూడా ప్రభుత్వ జూనియర్ కళాశాల జఫర్గఢ్లో చదివాడు డిగ్రీ సీకేఎం ఆర్ట్స్ & సైన్స్ కాలేజ్ వరంగల్ లో బీపీఈడీ ప్రభుత్వ వ్యాయామ కళాశాల జీసీపీఈ హైదరాబాద్ లో, ఎంపీఈడి ఉస్మానియా యూనివర్సిటీలో పిహెచ్డి. రమేష్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీలో, అదేవిధంగా ఏపీ సెట్ 2012లో క్వాలిఫై అయినాడు. 2017 లో రాసిన గురుకుల ఎగ్జామ్ కోర్టు కేసుల వలన ఎన్ని సంవత్సరాల తర్వాత రిజల్ట్ ఇచ్చారు అందులో సెలెక్ట్ అయినందుకు హర్షం వ్యక్తం చేశారు. గురుకుల ఫీజుగా వచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ మా యొక్క గురువైన డాక్టర్ కళ్యాణ్ సార్ కి పీహెచ్డీ అడ్వైజర్ అయినటువంటి ప్రొఫెసర్ రమేష్ రెడ్డి గురువులందరికీ తల్లిదండ్రులకు స్నేహితులకు ధన్యవాదాలు తెలియజేసుకున్నాడు.

## మృతుడు కోల ఉప్పలయ్య
# కుటుంబ సభ్యులకు 5000 ఆర్థిక సహాయం

**-అందించిన కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొప్పుల హరిదీప్ రెడ్డి.**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలంలో పల్లెపహాడ్ గ్రామంలో మంగళవారం రోజున కోల ఉప్పలయ్య అనారోగ్యం కారణంగా రాత్రి 1:00 గంటలకు మరణించడం జరిగినది. వారికి రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కేహేచ్ఛఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 5000 రూపాయలను గ్రామ శాఖ అధ్యక్షుడు మాజీ వైస్ ఎంపీపీ కాలే మల్లేష్ ఆధ్వర్యంలో కుటుంబానికి అందజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గజ్జెల్లి శంకరయ్య, మాజీ ఎంపీటీసీ సుంకరి పరశురాములు, మాజీ గ్రామశాఖ అధ్యక్షులు మిర్యాల బీరయ్య, సెక్రటరీ జనరల్ కొత్తపల్లి పెంటయ్య,కుసుమని సత్యనారాయణ, మొగలాగని ఆంజయ్య, ఆలంశెట్టి సురేష్, కొమిరిశెట్టి ఐలయ్య, మాజీ వార్డ్ మెంబర్ గజ్జెల్లి పరశురాములు, మచ్చ నగేష్, లక్కర్స్ రమేష్, అల్లం చెట్టి రామచంద్రు, గజ్జెల్లి జానీ, కాల మల్లేష్, సుంకరి రాములు, అల్లం చెట్టి సందీప్, పంజాల రవి, జట్ట నరసయ్య, కొత్తపెల్లి మల్లయ్య, బోడపాట్ల మోహన్ రెడ్డి,రాజయ్య,గజ్జెల్లి ఎల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా సంగిశెట్టి క్రిస్టఫర్

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



తెలంగాణఉద్యమకారుల ఫోరం ఉమ్మడి నల్గొండ జిల్లా అధ్యక్షుడిగా రెండవసారి ఎన్నికైన యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోపరాజుపల్లి గ్రామానికి చెందిన సంగిశెట్టి క్రిస్టఫర్ ను రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ నియమిస్తూబుధవారం నియామక పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్రిష్టఫర్ మాట్లాడుతూ నా నియామకానికి సహకరించి నియమించినందుకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ కు కృతజ్ఞతలు తెలిపారుఉద్యమకారులకు రావలసిన హక్కుల కోసం తన వంతు కృషి చేస్తానని ఆయనఅన్నారు,నిజమైన ప్రతి ఉద్యమకారుడికి న్యాయంజరిగేంతవరకు తాను పనిచేస్తానని అన్నారు.

## పోచమ్మ తల్లి ని దర్శించుకున్న
# కార్పొరేటర్ రావుల శేషగిరి



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కుత్బుల్లాపూర్, గాజుల రామారం మున్సిపల్ సర్కిల్ కార్యాలయ అవరణ లో పోచమ్మ తల్లి దేవాలయం వద్ద దుర్గాష్టమి కి ఒకరోజు ముందు ప్రతి సంవత్సరము లాగే ఈ సంవత్సరం కూడా బుధవారం నిర్వహించిన పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారినీ దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి. ఈ కార్యక్రమంలో సర్కిల్ పరిధిలోని కాంట్రాక్టర్లు అధికారులు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ సందర్భంగా అంబటి మహేందర్ రెడ్డి చీరల పంపిణీ




**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్ర**
సద్దుల బతుకమ్మ పండుగ సందర్భంగా అమీనాపురం గ్రామంలోని హనుమంత నగర్ కాలనీలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మాజీ వార్డ్ మెంబర్ లాకావత్ బాలు మంగమ్మ చేతుల మీదుగా మహిళలకు చీరలను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమినాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సామల సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస రెడ్డి,యూత్ నాయకులు లింగాల నేతాజీ,లాకావత్ భరత్,కాసు సతీష్,లాకావత్ హుస్సేన్,లక్ష్మణ్ ఇమ్రాన్ పాష తదితరులు పాల్గొన్నారు.

## అవని వారధి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో
# మంద విక్రమ్ కు సేవా అవార్డు ప్రధానం




**తరంగాలు/ ప్రతినిధి, కే సముద్రం:**
అవని వారిది చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విజయదశమి సందర్భంగా సేవ భావంతో సమాజాభివృద్ధికి తోడ్పాటు అందించే వారికి దసరా పురస్కారం - 2024 ను ప్రధానం చేయడం జరిగింది. హైదరాబాదులోని శ్రీ త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో జరిగిన ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామానికి చెందిన మంద విక్రమ్ కు విద్యారంగ,సామాజిక రంగాలలో సమాజాభివృద్ధికి తన తోడ్పాటును అందిస్తున్న సందర్భంగా ఈ అవార్డు ప్రధానం చేయడం జరిగిందనీ ట్రస్ట్ చైర్మన్ నర్సింగ్ గౌడ్ తెలిపారు. అనంతరం మంద విక్రమ్ మాట్లాడుతూ ఈ అవార్డు రావడం చాలా ఆనందంగా ఉందని, ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రెసిడెంట్ పరమేశ్వరి, నిర్వాసితులకు కృతజ్ఞతలు తెలియజేసారు.

# మరిపెడ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన జిల్లాఎస్పీ

**తరంగాలు- డోర్నకల్ ఆర్సీ**



మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రంలోని పోలీస్టేషన్ ను బుధ వారం మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి, స్టేషన్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. స్టేషన్లో పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీఐ, ఎస్ఐ సిబ్బంది పాల్గొన్నారు.

## కామ్రేడ్ అనుమంతుల లింగయ్య సంతాప సభ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో కామ్రేడ్ అనుమంతల లింగయ్య వారి సంతాప సభకు ముఖ్య అతిథులుగా జిల్లా నాయకులు కామ్రేడ్ రచ్చ గోవర్ధన్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పార్టీలో నిర్మాణ పద్ధతిలో ఉంటూ ప్రజా సమస్యల మీద నిరంతరం ప్రజా పక్షాన ఒక్క పార్టీ నాయకుడిని కోల్పోవడం తీరని నష్టం ఆయన ఆశయ స్ఫూర్తితో ప్రజా పక్షాన పోరాడుతామని చెప్పారు. అదేవిధంగా ఈ పార్టీకి తీరని లోటుగా భావిస్తున్నాము. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి వేముల బిక్షం, సిపిఎం నాయకులు భాష బోయిన రాములు, మద్రిపల్లి మల్లయ్య , గ్రామ కార్యదర్శి తుమ్మలగూడెం యాదయ్య, కూరెళ్ల నాగయ్య, బండ సోమయ్య, అవనగంటి సోమయ్య, మారుపాక యాదయ్య, అవనగంటి చంద్రయ్య, వనం అంజయ్య, నిమ్మనగోటి మల్లయ్య, జక్కుల చంద్రయ్య, పొన్నం రాజమల్లు తదితరులు పాల్గొన్నారు.

## ఇటీవల మృతిచెందిన కందుల మార్కయ్య కుటుంబానికి50 కిలోల బియ్యం అందచేత

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**



యాదాద్రి భువనగిరి జిల్లా మూటకొండూర్ మండలం ఇక్కుర్తి గ్రామంలో ఇటీవల బిఆర్ఎస్ గ్రామ శాఖ సెక్రెటరీ జనరల్ కందుల నర్సింగరావు తండ్రి కందుల మార్కయ్య మృతిచెందడం జరిగింది. ఆయన మృతిపట్ల కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియచేసిన బి.ఆర్.ఎస్ రాష్ట్ర నాయకులు, సుదగాని ఫౌండేషన్ చైర్మన్ సుదగాని హరిశంకర్ గౌడ్.వారి సహకారంతో మృతుని కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యాన్ని స్థానిక బి.ఆర్.ఎస్ నాయకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు చొప్పరి మొగులయ్య , ఎస్సీ సెల్ మండలాధ్యక్షులు బోడా మహేష్ , బిఆర్ఎస్ పార్టీ నాయకులు చామకూర రంజిత్ రెడ్డి, ఓర్సుకుమార్ , దాసరి వెంకటేష్ , అయిల్లి అంజయ్య, బచ్చు మణికంఠ ,అయిలి అనిల్ , శివరాత్రి రవి ,ఉరడి భాస్కర్ , చామకూర సందీప్ రెడ్డి , అయిలి సాయికుమార్ , ఉరడి ప్రవీణ్ , ముద్దపాక చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మేయర్, మాతృమూర్తి దశదిన కర్మలో పాల్గొన్న ఇంజ మహేష్ మాదిగ



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ మాతృమూర్తి కీర్తిశేషులు బొంతు కలమ్మ తేదీ : 29-09-2024 రోజున స్వర్గస్తులైనారు. వారి దశదినకర్మ బుధవారం రోజు శ్రీ కృష్ణ కన్వెన్షన్, చక్రిపురం ఎక్స్ రోడ్, హైదరాబాదులో జరిగిన కార్యక్రమానికి, ఎం ఇ ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా ఇంచార్జ్ ఇంజ మహేష్ మాదిగ పాల్గొని, చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ మాజీ కార్పొరేటర్ గొల్లూరి అంజన్న, ఎమ్మెస్ఎఫ్ ఆలేరు నియోజకవర్గ నాయకులు కొయ బాలరాజ్ మాదిగ పాల్గొన్నారు.

## అమ్మవారు సరస్వతి దేవి రూపంలో దర్శనం

**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో హరిహర శ్రీ త్రిశక్తి ఆలయంలో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు మహంకాళి మహాలక్ష్మి మహాసరస్వతి అమ్మవారికి ప్రత్యేక అభిషేకం చేశారు. శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అమ్మవారు సరస్వతి దేవి అలంకారంలో దర్శనమిస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డీలర్ విధిగా స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలి...

**-మహబూబాబాద్ డివిజన్ సహాయవ్యవసాయ శాఖ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:**
మహబూబాబాద్ డివిజన్ సహాయ వ్యవసాయ శాఖ సంచారకులు అజ్మీర శ్రీనివాసరావు మండల వ్యవసాయ అధికారి బి. వెంకన్న తో కలిసి కేసముద్రం మండలంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ధనసరి ఎరువుల గోదాము సెంటర్లు,కేసముద్రం,ధనసరి,పెనుగొండ సెంటర్లను తనిఖీ చేశారు.ఎరువులకు సంబంధించినటువంటి స్టాక్ రిజిస్టర్లు,ఇన్వైసులు,ఈ-పాస్ మిషను,గోడం పాయింట్లు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఎరువుల డీలర్ విధిగా స్టాక్ రిజిస్టర్ మైంటైన్ చేయాలని,స్టాక్ రిజిస్టర్ తో సమానంగా గోడౌన్ బ్యాలెన్స్ మరియు,ఈ-పాస్ మిషన్ బ్యాలెన్స్ సమానంగా ఉండే విధంగా మైంటైన్ చేయాలని సూచించారు.రైతులకు ఆధార్ కార్డు మీద మాత్రమే ఎరువులను సరఫరా చేయాలని,రైతులు తమకు కావలసిన ఎరువుల కోసం,సొసైటీ సెంటర్లను గాని,ఎరువుల షాపులను,ఆగ్రో రైతు సేవ కేంద్రాలు గాని వచ్చినప్పుడు తప్పకుండా వారి యొక్క ఆధార్ కార్డు తీసుకువెళ్లి,తమకు కావలసిన ఎరువులను తీసుకోవాలని వారు కోరారు.అదేవిధంగా వానాకాలం సీజన్ కు సరిపోయే విధంగా యూరియా మరియు ఇతర ఎరువుల నిల్వలు,ప్రాథమిక వ్యవసాయ సంఘాలలో,ఆగ్రో రైతు సేవ కేంద్రాలలో,డీలర్ షాపుల వద్ద అందుబాటులో ఉన్నాయి కాబట్టి,రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని అన్నారు.ప్రతి డీలరు షాప్ లో ఉన్నటువంటి అన్ని రకాల కంపెనీ ప్రిన్సిపల్ సర్టిఫికెట్స్,ఓ ఫార్మ్స్,పురుగు మందులు మరియు ఎరువుల లైసెన్స్ లో పొందుపరచుకోవాలని కోరారు.డీలర్లు ఎవరైనా కొత్తగా గోదాములు తీసుకున్నట్లయితే అట్టి గోడౌను,ఎరువుల మరియు పురుగు మందుల, విత్తన లైసెన్స్ లో,నమోదు చేసుకోవాలని కోరారు.ప్రతి డీలరు వారి వద్ద ఉన్నటువంటి ఎరువుల నిల్వలను ప్రతిరోజు మండల వ్యవసాయ అధికారికి తెలియజేయాలని అన్నారు. ఎవరైనా డీలరు, నియమం నిబంధన



ఉల్లంఘించినట్లయితే, ఎరువుల చట్టం 1985 ప్రకారం మరియు శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాధికారి కేసముద్రం బి. వెంకన్న ,పి ఎస్ ఎస్ సి ఈ వో గోపాల మల్లారెడ్డి, వ్యవసాయ విస్తరణ అధికారులు, సాయి చరణ్,రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

**-సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న**

**తరంగాలు న్యూస్ తొర్రూర్.....**
తొర్రూర్ తాసిల్దార్ కి ఎన్నికల ముందు ఇచ్చినటువంటి హామీని ఆరు గ్యారంటీలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయవుగా అనేక రైతులు ఇబ్బంది గురవుతున్నారు 6 గ్యారంటీల హామీలను ప్రభుత్వం ఆశ చూపి ఎన్నికల్లో లబ్ధి పొంది 2, లక్షల రెండు లక్షల బ్యాంకు రుణమాఫీ మాఫీ కాలేదుజూన్ జూలైరుణమాఫీ సమయంలో రైతులకు రైతు భరోసా సాయాన్ని మొండిసే చూపిన ప్రభుత్వంఅదేవిధంగా జూన్ జూలై కాలంలో రైతులు పెట్టుబడి సాయం చెందక ప్రభుత్వం మోసపూరితంగా చేసిందని గ్రామీణ ప్రాంతం రైతులు దుయ్యపడ్డారుప పెన్షన్ 6000 వికలాంగులకు ఇస్తానని 4000 వృద్ధులకు ఇస్తానని పూసే లేదు అదేఊసే లేదు అదే విధంగా నేటి వరకు




రైతు భరోసా కొద్ది రోజుల్లో పంట కాలము వచ్చేసింది నేటి వరకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయబోగా గృహిణిలో ఉంటున్నమహిళలకు 2500 ఇస్తానని మహిళలను మభ్య పెట్టడం జరిగిందిఇవి ఆశ చూపి ప్రజలను మభ్య పెట్టడం జరిగింది అదేవిధంగా గత రవి కాలంలో 500 రూపాయలు కింటాకు బోనస్ వాగ్దానం చేసి ఎండాకాలం పంటను దాటవేసింది ఇప్పుడు వ్యవసాయ శాఖ మంత్రి ఈ సీజన్ కాలంలో బోనస్ అందజేస్తామని ప్రకటన మీద ప్రకటనలు చేస్తున్నారు దీని విషయంలో సిపిఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయన్న మండిపడ్డారు ఎన్నికల ముందు జనాన్ని మభ్యపెట్టి దాటవేసిన పరిస్థితి రైతులు అనేకమంది రోడ్ల మీదికి రావడం జరిగింది ఇదే పరిస్థితి ఉంటే ప్రజా ఉద్యమాలు తీవ్రం చేస్తూ రైతాంగాన్ని ప్రజా ఉద్యమాల్లో ముందుకొచ్చి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీసే పరిస్థితికి వచ్చేసింది ఇప్పటికైనా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రైతులను అర్థం చేసుకొని ఇచ్చిన మాటను నిలబెట్టుకోకపోతే తీవ్ర పరిణామాలు ప్రజలు చూపిస్తారని చెప్పి తెలియజేస్తున్నాం ఈ కార్యక్రమంలో లింగాల లింగ చారి వల్లపు చిన్న సాయిలు బొంతు దేవేందర్ శ్రీకాంత్ యాకన్న తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## సోమగాని హిమాన్ష్ కు అక్షరాభ్యాసం నిర్వహించిన

**-ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి**



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అవంతిపురంలోని ప్రసిద్ధ సరస్వతి దేవాలయంలో మూల నక్షత్రం సందర్భంగా జరిగిన అక్షరాభ్యాస వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా 200 పైగా చిన్నారులకు అక్షరాభ్యాసాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు చేసి చిన్నారులకు ఆశీర్వచనాలు అందించారు. ప్రత్యేకంగా 42వ వార్డు కాంగ్రెస్ ఇంచార్జి సోమగాని శ్రీనివాస్, భవ్య దంపతుల కుమారుడు హిమాన్ష్ కు అక్షరాభ్యాసం నిర్వహించారు.ఈ వేడుకలో డాక్టర్ శరత్ బాబు, బొప్పన రామ కోటేశ్వరరావు ఈఓ, కాటూరి రామచంద్ర ప్రసాద్, జయశంకర్ రామ్మూర్తి, శ్రీనివాస్ గోవిందు, రాజు వెంకయ్య, నాగయ్య తదితరప్రముఖులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, సరస్వతి అమ్మవారిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాను, హిమాన్ష్ ఉన్నత విద్యాభ్యాసం చేయాలని, ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తున్నాను. ఇలాంటి పూజలు ప్రతి చిన్నారికి ప్రారంభమే కాకుండా స్ఫూర్తిగా నిలుస్తాయి. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మా ప్రత్యేక ధన్యవాదాలు, శుభాకాంక్షలు, అని తెలిపారు.ఈ వేడుకలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి దంపతుల పూజలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

## వివిధ పార్టీల నుండి బీజేపీ పార్టీలోకి చేరికలు

**-రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో**




**తరంగాలు ప్రతినిధి/ భువనగిరి నియోజకవర్గం**
భారతీయ జనతా పార్టీలో వలిగొండ మండలంలోని గోకారం గ్రామం నుండి భాజపా రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఏలే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, చందుపట్ల వెంకటేశ్వరరావు సమక్షంలో 20 మంది కార్యకర్తలు వివిధ పార్టీల నుండి,బిజెపి పార్టీలో చేరడం జరిగింది.భారత ప్రధాని నరేంద్ర మోడీ యొక్క అభివృద్ధి పనులకు ఆకర్షితులై వారు చేసేటువంటి అభివృద్ధిని చూసి పార్టీలో జాయిన్ కావడం జరిగిందని పార్టీలో చేరిన వారు తెలియజేయడం జరిగింది.పార్టీలో చేరిన వారు చెర్క దానయ్యసత్యనారాయణ,శ్రీనివాస్,అరుణ్ వెంకటేష్,మల్లేష్,ఈ కార్యక్రమంలోవలిగొండ మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి,మండల కార్యదర్శి మందుల నాగరాజు,బైర్రు మల్లేశం,యువమోర్చా మండల అధ్యక్షుడు మందడి రంజిత్ రెడ్డి,పార్టీ నాయకులు రాధారావు మల్లేశం,పబ్బురమేష్,కట్ట దానయ్య,ప్రేమ్ కుమార్,కృష్ణ, భాషయ్య,శ్రీశైలం, నరేందర్ రెడ్డి,బ్బు రాము తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు Tharangalu Daily News Paper RNI . TELTEL / 2022 / 83463

# ఎస్సీ వర్గీకరణ అయ్యేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయాలి





-యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం లోని మహనీయ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా కలెక్టరట్ వరకు నల్ల జెండాలతో నిరసన ర్యాలీ
-ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు నిలిపివేయుట గూర్చి
-కలెక్టరేట్ ముందు ఎంఆర్పీఎస్ ధర్నా.
-అడిషనల్ కలెక్టర్ కు వినతిపత్రం.

**తరంగాలు,ఆలేరు ఆర్సీ:**
ఎంఆర్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు బుధవారం రోజు యాదాద్రి భువనగిరి జిల్లాలోని మహనీయ డా,, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం చౌరస్తా మీదుగా నల్ల జెండాలతో ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ , ఎంఎస్ఎఫ్ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో కలెక్టరేట్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. అనంతరం అడిషనల్ కలెక్టర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది. ఎంఆర్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, ఎంఎస్పీ జాతీయ నాయకులు మంద శంకర్ మాదిగ, ఎంఆర్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి ఇటుకల దేవేందర్ మాదిగలు హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో మూడు దశాబ్దాలుగా రాజీలేని పోరాటం చేస్తున్నాం. మొన్న ఆగష్టు 1వ తేదీన సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం ఎస్సీ వర్గీకరణను అమలు చేసుకునే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉందని చారిత్రాత్మక తీర్పును ఇచ్చింది. ఈ తీర్పు ద్వారా ముప్పై ఏళ్ల పోరాటానికి న్యాయమైన పరిష్కారం లభించింది. అయితే ఈ తీర్పు వచ్చిన అర్థ గంటలోనే అసెంబ్లీలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందిస్తూ సుప్రీం కోర్టు తీర్పును స్వాగతిస్తున్నాం, దేశంలో వర్గీకరణను అమలు చేసే తొలి రాష్ట్రంగా తెలంగాణ ఉంటుంది, ఇప్పటికే ఇచ్చిన ప్రతి నోటిఫికేషన్ లో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగేలా చూస్తాం అందుకు అవసరమైతే ఆర్డినెన్సు తీసుకువస్తామని ప్రకటించారు. కానీ ఇప్పటికే రెండు నెలలు గడిచినా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురాలేదు. సుప్రీం కోర్టు తీర్పు వచ్చిన తరువాత కూడా గత రెండు నెలలుగా విద్యారంగానికి సంబంధించి జరిగిన అన్ని కోర్సుల అడ్మిషన్లలో మాదిగ విద్యార్థులకు తీవ్ర అన్యాయం జరిగింది. అలాగే మరో వైపు ముఖ్యమంత్రి ఇచ్చిన మాటను మరచిపోయి డిఎస్సీ ద్వారా 11062 ఉద్యోగాలను భర్తీ చేస్తూ మాదిగలకు ఘోరమైన అన్యాయం చేస్తున్నారు. ఎంతో కాలం ఎస్సీ వర్గీకరణ కోసం వేచి చూసి , సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకువస్తారని నమ్మకంతో ఈ డిఎస్సీ ఉద్యోగాల మీద ఎంతో ఆశ పెట్టుకొని ఎదురుచూసిన మాదిగ నిరుద్యోగులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఘోరంగా మోసం చేయడం జరిగింది. ఎస్సీ వర్గీకరణ లేకుండా భర్తీ అవుతున్న 11 వేల టీచర్ నియామకాల్లో మాదిగలకు భారీ నష్టం జరుగుతున్నది. ఇవే కాదు డిసెంబర్ లోగా లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. ఎస్సీ వర్గీకరణ లేకుండా లక్ష ఉద్యోగాలు భర్తీ అయితే మాదిగ జాతికి తీరని నష్టం జరుగుతుంది. ఇప్పటికే ఉద్యోగాలు లేక ఎంతో వెనుకబడిపోయాం.మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి అన్యాయం చేయడం సరైంది కాదు. ఇప్పటికైనా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే వేగవంతంగా ఎస్సీ వర్గీకరణను అమలులోకి తీసుకురావాలని కోరుతున్నాం. ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేంత వరకు ఉద్యోగ నియామకాలు పూర్తిగా నిలిపివేయాలని కోరుతున్నాం. ఏ ఉద్యోగ నియామకాలైన ఎస్సీ వర్గీకరణను అమలు చేసిన తరువాతనే చేపట్టాలని డిమాండ్ చేయడం జరిగింది. కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్, కౌన్సిలర్ ఈరపాక నర్సింహ్మ, జూలూరు మాజీ సర్పంచ్ యాకారి నర్సింగ్ రావ్ మాదిగ, పీపుల్స్ మానిటరింగ్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సుర్వంగా శివలింగం, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కర్తల శ్రీనివాస్, గ్యాస్ చిన్న తదితర ప్రజా సంఘాల నాయకులు నిరసన ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి సందేల శ్రీనివాస్ మాదిగ, ఎంఆర్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగ స్వామి మాదిగ, యం యస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్ మాదిగ,యం యస్ ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్ల బాలరాజు మాదిగ,యం ఈ ఎఫ్ జిల్లా ఇంచార్జీ ఇంజ మహేష్ మాదిగ, యం ఆర్ పీ యస్, యం యస్ పీ, యం యస్ ఎఫ్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య మాదిగ, కొమ్మానా బాల్ నర్సింహ్మ మాదిగ, బండారు శివ శంకర్ మాదిగ, బొడ్డు కృష్ణయ్య మాదిగ, భూడిద జానీ మాదిగ, మద్దూరు నర్సింగ్ రావ్ మాదిగ,జక్కి నగేష్, బుగ్గ దేవేందర్ మాదిగ, మేడి కోటేష్ మాదిగ, కానుకుంట్ల రమేష్ మాదిగ,సలింగజీ భిక్షపతి మాదిగ, భూడిద భాస్కర్ మాదిగ,మందుల లింగ స్వామి మాదిగ, ఎర్రగుంట ప్రభాకర్ మాదిగ, కోళ్ల జహంగీర్ మాదిగ,గూడెపు మధు మాదిగ, నారికడప నర్సింగ్ రావ్ మాదిగ,గోపాల్ దాస్ యాదగిరి మాదిగ, మైలారం జంగయ్య మాదిగ, వంకరి శ్రీకాంత్ మాదిగ, కందుల అంజయ్య మాదిగ, పల్లెర్ల రామ్ చంద్రం మాదిగ, గట్టు రాములు మాదిగ, మీసాల నర్సింహ్మ మాదిగ, పోచంపల్లి భిక్షపతి మాదిగ,పెద్దల శ్రీనివాస్ మాదిగ, మోత్కూపల్లి నవీన్ మాదిగ, మొగిలిపాక సత్తయ్య మాదిగ, కారుపాటి రాజు మాదిగ, గురుకు యాదగిరి మాదిగ, కారుపాటి యాదగిరి మాదిగ,నల్ల బాల స్వామి మాదిగ, దుబ్బ బాలు మాదిగ, ఎర్రోళ్ల జహంగీర్ మాదిగ, శ్రీపతి ఎల్లేష్ మాదిగ, వాసలమర్రి రవి మాదిగ, అజ్మీరా నాయక్, అందె శ్రీకాంత్ మాదిగ, కోయ బాలరాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## పిడిఎస్ బియ్యం పట్టివేత

**తరంగాలుప్రతినిధి/ జఫర్గడ్:**
అక్రమంగా నిల్వచేసిన 35 క్వింటాళ్ల పిడిఎఫ్ బియ్యాన్ని జఫర్గడ్ పోలీసులు పట్టుకున్నారు. జఫర్గడ్ ఎస్సై రాంచరణ్ తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలో అక్రమంగా పీడీఎస్ బియ్యం రవాణా చేస్తున్నారనే విశ్వసనీయ సమాచారంతో ఎస్.ఐ. రాంచరణ్ తన సిబ్బంద్ది తో కలిసి మండల కేంద్రంలోని పిల్లి వెంకటయ్యకు చెందిన ఇంటీ వద్ద తనిఖీ చేశారు.ఈ తనిఖీల్లో అక్రమంగా నిల్వచేసిన సుమారు 35 క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.మండల కేంద్రంనికి చెందిన ఎం.డి హాబీబ్ ఖాన్ ఇంటి ని కిరాయికి తీసుకొని చుట్టుపక్కల గ్రామాల నుండి పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి అక్కడ నిలువ చేసి అధిక ధరలకు అమ్మతున్నాడు అని తెలుసుకొని బియ్యం తో పాటు సరఫరా చెయ్యడానికి ఉపయోగించే వాహనాన్ని స్వాధీన పర్చుకొని వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన సిఐ సొలొమను రాజు

**తరంగాలు, ఆలేరు ఆర్సీ:**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)పోలీస్ స్టేషన్ ఎస్హెచ్ఓగా బాధ్యతలు చేపట్టిన సిఐ సొలొమను రాజు. ఎస్హెచ్ఓగా బాధ్యతలు స్వీకరించిన సిఐకీ శుభాకాంక్షలు తెలిపిన ఎస్సై ఎస్ కృష్ణయ్య, ఏఎస్సై, హెడ్కానిస్టేబుల్, పోలీసు సిబ్బంది.



## ప్రజలంతా సంతోషంగా ఉండాలని ప్రార్థించిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ తరంగాలు**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి మల్లంపేటలో ఏర్పాటు చేసిన దుర్గాదేవి నవరాత్రి వేడుకల్లో అమ్మవారు సరస్వతి దేవిగా దర్శనమిచ్చారు. ఈ నవరాత్రి వేడుకలకు ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ దేవీ నవరాత్రులలో భాగంగా బుధవారం అమ్మవారు సరస్వతి అవతారంలో ఉంటూ విద్యాబుద్ధులు ప్రసాదించే తల్లిగా పూజలందు కుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ అర్కల అనంతస్వామి, స్థానిక బస్తీ తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు తహసీల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన నేమిల అంజిరెడ్డి

**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తహసీల్దార్ గా బుధవారం రోజు బాధ్యతలు స్వీకరించిన నేమిల అంజిరెడ్డి. బాధ్యతలు చేపట్టిన తహసీల్దార్ కి శుభాకాంక్షలు తెలిపిన తహసీల్ ఆఫీస్ సిబ్బంది.



## శ్రీ లక్ష్మీదుర్గ వేబ్రిడ్జీ, వాషింగ్ సెంటర్ ని ప్రారంభించిన తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి





**తరంగాలు, ఆలేరు ఆర్సీ :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం మల్కలపల్లి గ్రామంలోని ఇండియన్ పెట్రోల్ బాంక్ పక్కన వెంకటాపూర్ మాజీ సర్పంచ్ కల్లూరి ప్రభాకర్ రెడ్డి కుమారుడు, కల్లూరి శ్రీనాథ్ రెడ్డి ఏర్పటు చేసిన శ్రీ లక్ష్మీదుర్గ వేబ్రిడ్జీ మరియు వాషింగ్ సెంటర్ ను ప్రారంభించిన ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు పిన్నపురెడ్డి నరేందర్ రెడ్డి, సెక్రెటరీ జనరల్ శాగార్ల పరమేష్ యాదవ్,పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి, మాజీ ఎంపీపీ బబ్బూరి రవీందర్ గౌడ్, మాజీ సర్పంచులు నాంసాని సత్యనారాయణ, ఇమ్మడి మలప్ప ,బిచ్చు నాయక్,సురేష్, భూక్యా రాంజీ నాయక్, అనుముల వెంకట్ రెడ్డి,సింగం వెంకటేశ్ గోవిందా చారి, అమరేందర్ రెడ్డి, మాజీ ఎంపిటిసి లు గిద్దె కరుణాకర్, గుగులోత్ బద్దు నాయక్, భాస్కర్ నాయక్,బీఆర్ఎస్వీ ఆలేరు నియోజకవర్గ సెక్రటరీ జనరల్ రాసాల ఐలేష్ యాదవ్ , నాయకులు తుపాకీ బాలరాజు , కానుకరాజు, యాదగిరి, మధుసూదన్ రెడ్డి , రాజు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## టీచర్ ఉద్యోగులకు నియామకమైన వారికి ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభినందనలు...




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
మిర్యాలగూడ డివిజన్ పరిధిలో డీఎస్సీ 2024 ద్వారా నియామకం కాబడిన 144 మంది నూతన ఉపాధ్యాయులకు బుధవారం లాల్ బహదూర్ స్టేడియంలో ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేత కార్యక్రమాన్ని జండా ఊపి ప్రారంభించిన మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాపాలనలో నిరుద్యోగుల జీవితాలలో వెలుగులు నింపే విధంగా ప్రభుత్వం కార్యాచరణ ప్రణాళికతో ముందుకు పోతుందని అన్నారు. నియామకం కాబడిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలుపుతూ మిర్యాలగూడ నియోజకవర్గంలో నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ విద్యారంగమునకు ప్రథమ ప్రాధాన్యత అందిస్తున్నామని, వృత్తి నిబద్ధతతో విధులు నిర్వర్తించి నిరుపేద వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, మండల విద్యాధికారులు బాలు, బాలాజీ నాయక్, వెంకన్న, ఆర్ రవి, కాంగ్రెస్ నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

## ఉపాధ్యాయ నియామక పత్రం అందుకున్న కుర్ర శ్రీను



**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
అడవిదేవులపల్లి మండలం, బంగారికుంట తండా గ్రామపంచాయతీకి చెందిన కుర్ర శ్రీను ఉపాధ్యాయ నియామక పత్రం అందుకోవడం పేద కుటుంబానికి గొప్ప గౌరవం. రామకోటి-రుక్క దంపతుల కుమారుడు శ్రీను గతంలో నాలుగు సార్లు డిఎస్సి (డిస్ట్రిక్ట్ సెలక్షన్ కమిటీ) పరీక్షలు వ్రాసి ఫలితం పొందలేకపోయినా, ఈసారి పట్టుదలతో చదివి ఎస్టి (వనజాతి) కేటగిరీలో ఎస్జిటి (సెకండరీ గ్రేడ్ టీచర్) విభాగంలో జిల్లాలో 15వ ర్యాంకు సాధించి ఉపాధ్యాయ నియామకాన్ని పొందారు.బుధవారం హైదరాబాద్లోని ఎల్బి స్టేడియంలో నిర్వహించిన ఉపాధ్యాయ నియామక పత్రాల కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా నియామక పత్రాలు అందజేసినారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాల స్టాల్లలో జిల్లా విద్యాశాఖ అధికారి బొల్లారం బిక్షపతి చేతుల మీదుగా కుర్ర శ్రీను తన నియామక పత్రాన్ని స్వీకరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పానుగోతు సైదా నాయక్, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కొర్ర కృష్ణకాంత్ నాయక్, మొల్కచర్ల మాజీ సర్పంచ్ కుర్ర శ్రీను, మోడల్ స్కూల్ ఉపాధ్యాయుడు కుర్ర చందు, అజ్మీర శ్రీను తదితరులు పాల్గొని కుర్ర శ్రీనును అభినందించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## వీర నారీమణుల ఆధ్వర్యంలో ఘనంగా బహుజన బతుకమ్మ వేడుకలు

**-లంబాడ హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు భానోత్ బద్రు నాయక్**




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** తెలంగాణ ప్రజల సంస్కృతి సాంప్రదాయం అస్తిత్వానికి ప్రతీక అయినటువంటి బతుకమ్మ ఉత్సవాలు... వీరనారీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో ఖమ్మం నగరంలోని బీ కే బజారు లో బహుజన బతుకమ్మ వేడుకలను బుధవారం కార్యాలయం ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేకంగా ఆహ్వానితులైన డాక్టర్ కూరపాటి ప్రదీప్ సతీమణి డాక్టర్ ప్రీతి , న్యూస్ రీడర్ భారతి , ప్రముఖ డాక్టర్లు కె.వి కృష్ణారావు , విజయ్ చౌహాన్ లు ఈ సందర్భంగా వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా కమిటీకి పెద్ద ఎత్తున్న బహుజన బతుకమ్మ వేడుకలు నిర్వహిస్తున్నందుకు అభినందనలు ప్రకటిస్తూ , అందరికీ బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బానోత్ బద్రు నాయక్ పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ షౌకత్ ,సమితి సలహాదారులు పుల్లూరి నాగయ్య సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్యా ఉపేంద్రబాయి , జిల్లా గౌరవ అధ్యక్షురాలు షేక్ .నజీమా. జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడాల ఝాన్సీ , ఉపాధ్యక్షు రాళ్ల జ్యోతి, త్రివేణి , నాయకులు లలిత, విజయ, శ్రీదేవి, ఉష భవాని సుభద్ర విజయలక్ష్మి శైలజ సృజన జయమ్మ ,నాగమణి , ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక నాయకులు రవీంద్ర నాయక్ ,సాయి,నాయక్, మురళి తదితరులు పాల్గొన్నారు.

## శుభ కార్యాలానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తరంగాలు/ ప్రతినిధి, కేసముద్రం:** కేసముద్రం మండలం దన్నసరి గ్రామ పంచాయతీ పరిధిలో బోడ తండకి చెందిన అశోక్-అనుష ల ఎంగేజ్మెంట్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు దశ్రు నాయక్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు,ఇనుగుర్తి మండల అధ్యక్షుల కురెళ్ళి సతీష్,దన్నసరి గ్రామ మాజీ ఉప సర్పంచ్ బానోత్ వెంకన్న,మాజీ ఎంపీటీసీ బలు,గ్రామ కమిటీ అధ్యక్షుడు కొండా సురేష్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ యాదగిరి,సుమన్,తదితరులు పాల్గొన్నారు.

## దీనినే అందామా మార్పు అని ? అభివృద్ధి అని ?



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** జిల్లాని పరిపాలించే అధికారి ఓ గొప్ప కలెక్టర్ చెప్పులు వేసుకొని బతుకమ్మ ఆడడం ఏంటి .?ఒక జిల్లాకి కలెక్టర్ అయ్యుండి చెప్పులు వేసుకుని దీపం వెలిగించడం ఏంటి.? దీనినే అందామా మార్పు అని ? అభివృద్ధి అని ? బతుకమ్మ పండుగ అంటే తీరొక్క పువ్వులు తీసుకొచ్చి పేర్చి,ఆ బతుకమ్మలో పసుపుతో ముద్దని తయారుచేసి గౌరీ మాతగా కొలుస్తూ,తొమ్మిది రోజులు ఆడపడుచులంతా కలిసి బతుకమ్మ చుట్టూ తిరుగుతూ, పిల్ల, పెద్ద, ముసలి,ముతక, వ్యత్యాసం లేకుండా, ఆటపాటలతో సాంప్రదాయంగా జరుపుకునే చరిత్ర కలిగినటువంటి హిందువుల యొక్క గొప్పపండుగ ఈ బతుకమ్మ పండుగ దీనిలో సైన్స్ కూడా దాగి ఉంది... కానీ మన దౌర్భాగ్యం కొందరు తల్లిదండ్రులు పిల్లలకి చెప్పక నా.? లేక మరేంటి.? చెప్పులు వేసుకొని బతుకమ్మ ఆడడం ఏంటి .?ఒక జిల్లాకి కలెక్టర్ అయ్యుండి చెప్పులు వేసుకుని దీపం వెలిగించడం ఏంటి.? దీనినే అందామా మార్పు అని ? అభివృద్ధి అని? దయచేసి ప్రతి ఒక్కరిని వేడుకుంటున్న ఏ మతమైనా గొప్పది అభివృద్ధి పేరుతో చరిత్ర కలిగిన పండగలను ఇలా చెప్పులు వేసుకుని దీపాలు వెలిగిస్తూ అగౌరవ పరచకండి.అది సామాన్య ప్రజలైన,అధికారంలో ఉన్న వారైనా,మరెవరైనా సాంప్రదాయాలను గౌరవించండి.

## కేసముద్రం మండలం తహసీల్దార్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు...

**-భక్తి శ్రద్దలతో బతుకమ్మను పేర్చిన రెవిన్యూ మహిళా ఉద్యోగులు**

**-ఆడి పాడిన రెవిన్యూ మహిళా ఉద్యోగులు, బతుకమ్మ సందడి**

**-మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం అక్టోబర్ 9 తెలంగాణ గళం ప్రతినిధి**



**తరంగాలు /ప్రతినిధి, కేసముద్రం:** యావత్తు తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఆడబిడ్డ భక్తి శ్రద్దలతో మొదటి రోజు నుండి ఆఖరి పథకం వరకు అత్యంత భక్తి శ్రద్దలతో నిర్వహించుకునే బతుకమ్మ రాష్ట్రమంత వివిధ ప్రభుత్వ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. అలాంటి వేడుకలే మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తహసీల్దార్ కార్యలయంలో జరిగాయి.. ఆఫీస్ మొత్తాన్ని పూల వనంగా మర్చి ఆహ్లాదకరమైన వాతావరణన్ని ఏర్పాటు చేసిరెవిన్యూ మహిళా ఉద్యగులు బతుకమ్మ సంబరాలు నిర్వహించరు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఆడపడుచులకు అత్యంత ఇష్టమైన పండుగ బతుకమ్మ అని తెలిపారు.. బతుకమ్మ పండుగ అనేది మన తెలంగాణ పండుగ మన పండుగను మనం జరుపుకోవడం ఎంతో సంతోషకరమైన విషయమని తెలంగాణ జీవన సాంస్కృతిక ప్రతీక బతుకమ్మ పండుగని, పకృతిలో లభించే తిరొక్క పువ్వులతో దేవుడిని ఆరాధించే పండుగ బతుకమ్మని వారన్నారు.. అనంతరం మహిళ ఉద్యోగులు మాట్లాడుతూ ఏలాగైతే రంగు రంగు పూలతో తొమ్మిది రోజులు ఒకొక్క రోజు జరిగే బతుకమ్మ కు ఒకొక్క పేరుతో పెర్చుతామో ఆడపిల్ల జీవితం కూడా అలాగే రంగు రంగులుగా సంతోషంగా ఉండాలని గౌరీ దేవిని పూజిస్తూ బతుకమ్మని చేసుకుంటారని అన్నారు ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఉద్యగులు సౌజన్య, శ్రావణి స్వరూప, నాగలక్ష్మి, సువాసిని, స్వప్న, యకలక్ష్మి మరియు ఇతర సిబ్బంది పాలుగోన్నారు.

# బిసి రాజ్యాధికారమే లక్ష్యం

**-శక్తి మిషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కర్తాల శ్రీనివాస్**



**తరంగాలు, ఆలేరు ఆర్సీ :** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో బుధవారం రోజున ఏర్పాటు చేసిన బిసి రాజ్యాధికారం - ఒక సమాలోచన సమావేశంలో పాల్గొన్న వివిధ వర్గాలకు చెందిన వక్తలు"బిసి రాజ్యాధికారమే లక్ష్యం"అనే ఏక వాక్య తీర్మాణాన్ని చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా రైతు సమన్వయ పూర్వ అధ్యక్షులు కొలుపుల అమరేందర్ మాట్లాడుతూ "బిసిలు ఆర్థికంగా ఎదగాలన్నారు. చదువునే ఆయుధంగా మార్చుకొని పరిపాలకులుగా మారాలన్నారు. ప్రతి ఒక్కరు తమ చుట్టూ ఉన్న వారికి చదవడంలో సహాయం చేయాలన్నారు. పండుగలు,వేడుకలను ఆర్భాటంగా చెయ్యడం మాని అట్టి మొత్తాలను పొదుపుగా మార్చుకోవాలని సూచించారు. జూనియర్ కళాశాల యాజమాన్య సంఘము రాష్ట్ర నాయకులు సింగనబోయిన మల్లేశం మాట్లాడుతూ బిసి రాజ్యాధికారం సాధించాలంటే బిసి కులాల్లో వున్న ఇగో పోవాలన్నారు, కేవలం ఓటు బ్యాంకులుగా కాక పరిపాలకులుగా మారాలని సూచించారు. జిల్లా విజిలెన్సు మరియు మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురుపంగ శివలింగం మాట్లాడుతూ ఉత్తర ప్రదేశ్ లో బహుజన రాజ్యాధికారాన్ని సాధించిన కాన్షిరాం వర్ధంతి రోజున ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చెయ్యడం హర్షనియ్యమన్నారు. బిసి రాజ్యాధికారానికి ఎస్సీ మరియు ఎస్టీల సహకారం చాలా అవసరమని తెలియజేశారు. లంబాడా హక్కుల పోరాట సమితి నాయకులు రాజు నాయక్ మాట్లాడుతూ జనాభా ప్రాతిపదికన చూసుకున్నా బిసి లకు రాజ్యాధికారం తప్పనిసరి అని తెలిపినారు. బిసి విద్యార్థి విభాగం నాయకులు పల్లగొర్ల రాందేవ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చిన నాటి నుండి ఇప్పటివరకు ఈ దేశంలో నిరాదరణకు గురిఅయినది బిసి వర్గాలన్నారు. జనాభా అనుగుణం గా రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం మాట్లాడుతూ రాజ్యాధికారం కోసం ఆవేశంతో కాకుండా ఆలోచనతో ముందుకెళ్లాలని సూచించారు. మహాత్మాగాంధీ యూనివర్సిటీ ప్రయివేట్ డిగ్రీ కళాశాల యాజమాన్య సంఘము కోశాధికారి దరిపల్లి ప్రవీణ్ మాట్లాడుతూ ఈ రోజు ప్రారంభమైన ఈ సమరోత్సాహం ఇలాగే కొనసాగాలన్నారు. విశ్వబ్రాహ్మణ ఐక్య సంఘము నాయకులు దేవరకొండ నర్సింహాచారి మాట్లాడుతూ బిసి అన్ని కులాల నాయకత్వాలను ఒక తాటిమీదికి వచ్చిన రోజున రాజ్యాధికారం సొంతం అవుతదని అన్నారు. శ్రీ నవభారత్ డిగ్రీ మరియు పిజి కళాశాల ప్రిన్సిపాల్ చిక్క ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ బిసి రాజ్యాధికారం ఎంతో దూరం లేదని,గ్రామ గ్రామాన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో భాస్కర్,రాజేష్ , రణధీర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలి

**-రాష్ట్ర రెవెన్యూ,శాఖ మంత్రి పొంగులేటి**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:** ఒకటవ డివిజన్ లో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్, ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి శంకుస్థాపన చేశారు. డంపింగ్ యార్డ్ వద్ద చెత్త డిస్పోజల్ కు ప్రణాళికలు రూపొందించాలని రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌరసంబంధాల,గృహ నిర్మాణ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. బుధవారం మంత్రి, ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో పర్యటించి ఒకటవ డివిజన్ టి.ఎన్.జి.ఓస్. కాలనీలో టి.యు.ఎఫ్.ఐ.డి.సి.నిధులు ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపట్టిన డంపింగ్ యార్డు అప్రోచ్,ఇంటర్నల్ సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య, ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వ విజయ్ బాబు లతో కలిసి శంకుస్థాపన చేశారు. డంపింగ్ యార్డ్ నిర్వహణ ప్రణాళికలు,తడి,పొడి చెత్త వేర్వేరుగా సేకరించేందుకు ప్రణాళికలు, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ ఏర్పాటు సంబంధిత అంశాల వివరాలను మంత్రి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధికారులతో మాట్లాడుతూ,డంపింగ్ యార్డ్ వద్ద ఒకే చోట పెద్ద ఎత్తున చెత్త డంప్ చేయడం వల్ల ఇబ్బందులు వచ్చే అవకాశం ఉందని, చెత్తను ఎప్పటికప్పుడు డిస్పోజ్ చేయాలని అన్నారు. తడి చెత్త, పొడి చెత్త వేరువేరు సేకరణపై మున్సిపల్ సిబ్బందికి శిక్షణ అందించాలని, ప్రజలలో కూడా అవగాహన కల్పించాలని అన్నారు. డంపింగ్ యార్డ్ వద్ద వేసిన చెత్త డిస్పోజ్ ప్రణాళిక తప్పనిసరిగా ఉండాలని లేని పక్షంలో స్థానిక ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఉంటాయని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని అన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్లకు కూడా రోడ్డు సౌకర్యం ఉండేలా ప్రతిపాదనలు సమర్పించాలని అన్నారు. ఒకటవ డివిజన్ లో డంపింగ్ యార్డ్ అప్రోచ్ రోడ్, అంతర్గత రోడ్లకు ప్రభుత్వం కోటి 15 లక్షల రూపాయలు మంజూరు చేసిందని,ఈ నిధులను సద్వినియోగం చేసుకుంటూ నాణ్యతతో కూడిన రోడ్లు,అగ్రిమెంట్ సమయంలోగా వేయాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో ఒకటవ డివిజన్ కార్పొరేటర్ తేజావత్ హుస్సేన్,ఖమ్మం ఆర్డీఓ గణేష్, ఖమ్మం అర్బన్ తహశీల్దార్ సిహెచ్.స్వామి,తదితరులు పాల్గొన్నారు.

# మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు

-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-అక్టోబర్ 11న ఖమ్మం, పాలేరు,మధిర నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

-ఖమ్మం, పాలేరు నియోజకవర్గాలలో గురుకుల సముదాయ స్థలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :** అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో జరిగే ఉపముఖ్యమంత్రి, మంత్రుల పర్యటనకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఖమ్మం,పాలేరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో సమీకృత గురుకులాల సముదాయాలు నిర్మించే స్థలాలను పరిశీలించారు. పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద , ఖమ్మం నియోజకవర్గానికి సంబంధించి రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద నూతనంగా నిర్మించనున్న సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయ స్థలాలను కలెక్టర్ పరిశీలించి, మంత్రుల పర్యటనకు అవసరమైన ఏర్పాట్లపై అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయం నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, ఇందులో భాగంగా తొలి విడతలో జిల్లాలోని ఖమ్మం, పాలేరు, మధిర అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మాణాలకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు.పాలేరు నియోజకవర్గానికి సంబంధించి ఖమ్మం రూరల్ మండలం పోన్నెకల్లు వద్ద,ఖమ్మం నియోజకవర్గం రఘునాథపాలెం మండలం జింకల తండా వద్ద,మధిర నియోజకవర్గం సంబంధించి బోనకల్ మండలం లక్ష్మీపురంలో సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలల సముదాయాలు నిర్మిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.అక్టోబర్ 11న ఖమ్మం జిల్లాలో మంజూరైన సమీకృత గురుకులాలకు డిప్యూటీ ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు హాజరై శంకుస్థాపన చేయడం జరుగుతుందని అన్నారు. అక్టోబర్ 11న ఉదయం 9 గంటలకు పాలేరు నియోజకవర్గం, 11 గంటలకు మధిర నియోజకవర్గం, మధ్యాహ్నం 2 గంటలకు ఖమ్మం నియోజకవర్గంలో శంకుస్థాపన చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. మంత్రుల పర్యటన సందర్భంగా ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలని,సభా స్థలం, సౌండ్ సిస్టం,ప్రజలకు సరిపడా కుర్చీలు,టెంట్,సభా వేదిక,ఫైలాన్ ఫోటో,వీడియోలతో అవగాహన ప్రదర్శన కోసం ఎల్ఈడీ ప్యానెల్ ఏర్పాటు,త్రాగునీరు సౌకర్యం,విద్యార్థులకు ఇబ్బందులు కలగకుండా వసతుల కల్పన వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలించి ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట శిక్షణ సహాయ కలెక్టర్ మ్రిణాల్ శ్రేష్ఠ,ఎస్ఇ ఆర్ అండ్ బి హేమలత,జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బతుకమ్మ ఆట స్థలాన్ని పరిశీలించిన

-మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజిని కిషన్...



**తరంగాలు/ నర్సంపేట:** సద్దుల బతుకమ్మను పురస్కరించుకొని మహిళలు బతుకమ్మ ఆడే స్థలాన్ని కౌన్సిలర్లు,అధికారులతో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ గుంటి రజని కిషన్ పరిశీలించారు.ఈ సందర్భంగా మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు.ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ నర్సంపేట పట్టణ ఆడపడుచులందరికి సద్దుల బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు.ఎలాంటి అవాంతరాలు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆడపడుచులు ప్రతి సంవత్సరం సద్దుల బతుకమ్మ ఆడడం కోసం ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నామని,ఈ సంవత్సరం కూడా అంతకు మించిన ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. బతుకమ్మ పండగ అంటే మహిళలకు ఎంతో ప్రీతిపాత్రమైనదని, ఆడపడుచులు సుదూర ప్రాంతాల నుండి పుట్టింటికి వస్తారని,మన ఆడపడుచులతో నర్సంపేట కళకళలాడుతుందని తెలిపారు.వారి కలలకు మనం వెలుగులు ఇవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే బతుకమ్మ ఆడే స్థలాన్ని వెలుగులతో నింపాలని ఆదేశించారు. గతంలో కంటే కూడా ఈ సంవత్సరం ఏర్పాట్లు అధికంగా చేయాలని మహిళలకు ఎటువంటి అవాంతరాలు రాకుండా చూడాలని ఇంటి నుండి బతుకమ్మ ఆడుకోవడానికి వచ్చిన మహిళలు అంతే క్షేమంగా ఇంటికి చేరేవరకు మనదే బాధ్యత అన్నారు. పోలీసు అధికారులు కూడా ఏర్పాటు చేసి మహిళలు ప్రశాంత వాతావరణంలో బతుకమ్మ ఆడేలాగా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు,అధికారులు,లైటింగ్ సిబ్బంది, తాదితరులు పాల్గొన్నారు.

# గుర్రం మల్లేష్ ని ఘనంగా సన్మానించిన సుశ్రుత గ్రామీణ వైద్యులు



**తరంగాలు, ఆలేరు ఆర్సీ:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం సమావేశం నిర్వహించారు . సుశ్రుత గ్రామీణ వైద్యులు , జర్నలిస్ట్ గుర్రం మల్లేష్ కి భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ వచ్చిన శుభ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఆధ్వర్యంలో శాలువతో సత్కరించి ఘనంగా సన్మానించారు . ఈ సందర్భంగా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల అధ్యక్షులు వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రచార కార్యదర్శి , ఉత్తమ జర్నలిస్ట్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ కి హైదరాబాద్ కింగ్ కోటి తిలక్ రోడ్ బొగ్గుల కుంట లోని తెలంగాణ సరస్వత పరిషత్ ఆడిటోరియంలో ఆసియన్ వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ , స్ఫూర్తి ఇంటర్నేషనల్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ , పీస్ ఆఫ్ ఇండియా ఎన్జీవో , స్ఫూర్తి సర్వీస్ సొసైటీ ఇండియా ఎన్జీవో, ఆసియా వేదిక్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ సంయుక్త ఆధ్వర్యంలో డాక్టర్ లయన్ ఆకుల రమేష్ చేతుల మీదుగా భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ ని,అవార్డు కు సంబంధించిన సర్టిఫికెట్ మరియు మెడల్ అందుకున్న గుర్రం మల్లేష్ మా సుశ్రుత గ్రామీణ వైద్యుడు అని చెప్పుకోవడానికి చాలా గర్వంగా సంతోషంగా ఉందని అన్నారు . సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం తరుపున శుభాకాంక్షలు తెలుపుతూ ఇంకా ఎంతో ఎత్తుకు ఎదగాలని మనసుపూర్తిగా కోరుకుంటున్నాని అన్నారు . భారతీయ స్ఫూర్తి సేవా రత్న నేషనల్ అవార్డ్ గ్రహీత గుర్రం మల్లేష్ మాట్లాడుతూ నన్ను ప్రోత్సహించి నా ఎదుగుదలకు వెన్నుముక లాగా వున్న సుశ్రుత గ్రామీణ వైద్య సోదరులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలిపారు . ఈ కార్యక్రమంలో సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల గౌరవ అధ్యక్షులు , జిల్లా ఉపాధ్యక్షులు బి ఎల్ నారాయణ గౌడ్ , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి అంబటి రాజయ్య , సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం మండల కోశాధికారి గడ్డం అశోక్ , సుశ్రుత గ్రామీణ వైద్యులు అంబటీ రవి కిరణ్ , ఎల్లారెడ్డి , శ్రీనివాస్ , దేవదాస్ , నాగరాజు , శ్రీనివాస్ , నరేందర్ , శ్యామ్ బాబు , అత్రి , నరేందర్ , నర్సింహ , మధు , అచ్చయ్య , లక్ష్మణ్ , స్వామి , శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# ఆకుల సాంబరావుకు ఘన సన్మానం...



**తరంగాలు/ నల్లబెల్లి** ఉద్యమకారుల ఫోరం (టఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆకుల సాంబరావు ను నల్లబెల్లి మండల తెలంగాణ ఉద్యమకారులు ఘనంగా సన్మానించారు.ఆకుల సాంబరావును రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎంపిక చేసిన రాష్ట్ర ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు చీమ శ్రీనివాస్ కు, రాష్ట్ర కమిటీకి ఉద్యమకారుల తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు బొట్ల పవన్, బట్టు సాంబయ్య, గుమ్మడి వేణు కొత్తగట్టు ప్రభాకర్, కొయ్యడ కుమారస్వామి, పల్లికొండ రవి, బొట్ల దయాకర్, సామల దేవేందర్, పప్పు విజయకుమార్, గాదం శ్రీనివాస్ ,బోయిని శ్రీనివాస్ పరికి నవీన్, ఓదెల రవి ఉద్యమకారులు,తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులు విలువలతో పని చేయాలి

-వర్కింగ్ జర్నలిస్ట్ అడ్ హక్ కమిటీ చైర్మన్ కాసర్ల నరసింహ రెడ్డి



**తరంగాలు/ నర్సంపేట** జర్నలిజం కత్తి మీద సాము లాంటిదని విలువలతో కూడిన జర్నలిజం అవసరమని నర్సంపేట డివిజన్ ఆరు మండలాల విలేకరులంతా కలిసి ముగ్గురు సభ్యులతో కూడిన అడ్ హక్ కమిటీనీ ఎన్నుకోవడం జరిగింది కమిటీ చైర్మన్గా కాసర్ల నరసింహారెడ్డి నీ కమిటీ సభ్యులుగా గాదం రవి. ఇంగోలి అశోక్ రావు ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.పట్టణంలో ఏర్పాటు చేసిన ఆరు మండలాల విలేకరుల సమావేశంలో ఈ సందర్భంగా చైర్మన్ కాసర్ల నరసింహారెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టులకు విలువలు ముఖ్యమని విలువలతో కూడిన జర్నలిజాన్ని నేటి సమాజం కోరుకుంటుందని నిజాయితీగా నిష్పక్షపాతంగా జర్నలిస్టులు తన పాత్రను నిర్వర్తించాలన్నారు జర్నలిస్టులకు నైతిక విలువలతో పాటు సమాజంపై అవగాహన ఉండాలని మంచి కథనాలు రాసినప్పుడే జర్నలిస్టుగా గుర్తింపు లభిస్తుంది అన్నారు. ఈ మధ్యకాలంలో కొంతమంది జర్నలిస్టులు స్వలాభం కోసం తమ అభివృద్దే ధ్యేయంగా పనిచేస్తూ మిగతా వారిని చులకనగా చూస్తున్నారని అది మంచి పద్ధతి కాదని అన్నారు. ప్రతి ఒక్క విలేఖరి ఆ సంస్థ నిబంధనల మేరకు నడుచుకోవాల్సి ఉంటుందని ఇక్కడ మాత్రం జర్నలిస్టులంతా ఒకే కుటుంబం లాగా ఉండాలన్నారు. మన మధ్య బేధాయప్రాయాలు ఉంటే మనమే మాట్లాడుకుని పరిష్కరించుకోవాలని రాబోవు జర్నలిస్టులకు ఆదర్శంగా ఉండాలన్నారు. సమాజంలోని అసమానతలను వెలికి తీయడమే కాకుండా సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని అన్నారు. మన సమస్య ఏదైనా సంఘటితంగా పోరాడాలని మన సమస్యల పట్ల మనమే ఐక్యమత్యంగా ఉండి సాధించుకోవాలన్నారు. సభ్యులుగా ఎన్నికైన గాధం రవి, ఇంగోలిఅశోక్ రావులు మాట్లాడుతూ భవిష్యత్తులో కార్యచరణ రూపొందించుకొని ప్రతి ఒక్క జర్నలిస్టు ఆదర్శంగా తన వృత్తికి న్యాయం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో నర్సంపేట వివిధ పత్రికల ఆర్సీలు మేదరబోయిన శ్రీనివాస్ ,కుంటమల్ల అరవింద్, మురళీధర్, రంజాన్, వెంకట్ నారాయణ, శ్రీనివాస్, జేల్లా నరేష్, కొమ్ము బాలరాజు సుమంత్,వీరభద్రం ,కార్తీక్ ,శ్రీకాంత్.బేతం అఖిల్, సురేష్, సుధాకర్, రమేష్ ,మహేష్ వివిధ మండలాల రిపోర్టర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సేవలు అందించాలి

-మంద సంపత్ కెవిపిఎస్ హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి** డెంగ్ ఫీవర్ తో ఇబ్బందులు ఎదుర్కొంటున్న సామాన్య ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సేవలు అందించాలి అని మంద సంపత్ (కెవిపిఎస్) కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కోరారు.గత 4 నెలలుగా విష జ్వరాల తొ ప్రజలు అనేక ఇబ్బ%శీ%ద్దులకు గురవు తున్నారు ఎక్కువగా డెంగ్యూ వైరస్ తో పాటు కాఫ్, ఫిఫర్ ఒంటి నొప్పులతో రోజుల తరబడి హాస్పటల్ చుట్టూ తిరుగుతున్న సరియైన వైద్యం అందకపోవడం,ప్రభుత్వ హాస్పిటల్ లో సరైన వైద్యంతో పాటు కావలసిన ల్యాబ్ టెస్టులు అందుబాటులో కి తీసుకురాకపోవడం వలన మధ్యతరగతి పేదలు ఆశ్రయించాల్సిన ప్రభుత్వం హాస్పిటల్ పైన సరైన నమ్మకం లేకపోవడం వల్ల అనేకమంది ఆర్థిక ఇబ్బందులతో ప్రైవేట్ ఆస్పత్రిలోకి వెళ్లి డబ్బులు పెట్టలేని పరిస్థితులలో ప్రాణాలు కోల్పోవాల్సిన అవసరం ఏర్పడుతుంది కావున ఇప్పటికీ రాష్ట్రంలో ఎక్కువగా ఇబ్బంది పడుతున్న డెంగ్ కేసులు వీటిని అరికట్టే దాంట్లో ప్రభుత్వ డాక్టర్లు ప్రభుత్వ యంత్రాంగం పూర్తిస్థాయిలో పైపల్యం చెందిందని ఇప్పటికైనా డెంగ్యూ ఫీవర్ ని అరికట్టే చర్యల్లో భాగంగా ప్రభుత్వం ముందు చూపుతో వైద్యం అందించాలని అలాగే ప్రైవేట్ హాస్పిటల్ లోని ప్రభుత్వ డాక్టర్లు ప్రైవేట్ హాస్పిటల్ కి పంపడం ప్రజలకి వైద్య సౌకర్యం పట్ల అవగాహన లేకపోవడం ఇవన్నీ సమస్యలతో ఇబ్బందులు పడకుండా ఇప్పటికైనా తగు చర్యలు గ్రామ గ్రామం నుండి ప్రతి మండలం జిల్లా వ్యాప్తంగా వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉంచే విధంగా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.

## సిపిఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు సన్మానం చేసిన

**-జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా**



**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
హిమైత్ నగర్ లోని రాష్ట్ర కార్యాలయంలో సెప్టెంబర్ నెల వేతనం ఎన్ హెచ్ ఎం ఉద్యోగులకు ఇప్పించిన సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో ఎలక్షన్ కాంటాక్ట్ యూనియన్ స్టేట్ ప్రెసిడెంట్ ఎం.నరసింహ,జాతీయ ఆరోగ్య మిషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా,రాష్ట్ర డిప్యూటీ సెక్రటరీ దేవున బోయిన యాదవ్,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ బాలసుబ్రమణ్యం,రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ సురేష్ గౌడ్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ నూర సంపత్ కుమార్,జనగాం జిల్లా ప్రధాన కార్యదర్శి గణేష్,రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ టి.రోహిణి సింధుజ,విష్ణు, కరుణ,శ్రీనివాస్,ఎన్.సి.డీ. కౌన్సిలర్ జ్యోతి,శాం బిన్ అలీ, ఎన్.ఆర్.సి కౌన్సిలర్ శైలజ,లోకేష్,సి.హెచ్. పృధ్విరాజ్,వి సంధ్యారాణి,అజ్మత్ తదితరులు సన్మానంలో పాల్గొన్నారు...

## చిరంజీవి ధీరజ్ గౌడ్ ను ఆశీర్వదించిన...

**-మండల పార్టీ అధ్యక్షులు డా.బానోత్ సారంగపాణి**

**తరంగాలు/ నల్లబెల్లి:**
నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన మేడిపల్లి రాజు గౌడ్ కుమారుడు మేడిపల్లి దిరాజ్ గౌడ్ పుట్టినరోజు వేడుక బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నల్లబెల్లి బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులతో



కలిసి బిఆర్ఎస్ మండల అధ్యక్షులు డాక్టర్. బానోత్ సారంగపాణి హాజరై చిరంజీవి ధీరజ్ గౌడ్ ను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాక్స్ చైర్మన్ చెట్టుపల్లి మురళీధర్, పార్టీ ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి కోటి లింగా చారి,మాజీ సర్పంచ్ నానబోయిన రాజారాం, గుమ్మడి వేణు,మాజీ సర్పంచ్ లావుడియా తిరుపతి,గన్నే బోయిన చెరాలు, సట్ల శ్రీనువాస్ గౌడ్, నాగెల్లి శ్రీను వాస్,నాగేశ్వర రావు పెద్ద బోయిన రాజయ్య, రంజీత్, తదితరులు పాల్గొన్నారు.

# అంకుర ల్లో అధునాతన వైద్య సౌకర్యాలు





**-నూతన అంకుర హాస్పటల్ ప్రారంభోత్సవానికి హాజరైన మంత్రులు తుమ్మల, పొంగులేటి, ఎంపీ రఘురాం రెడ్డి**
**-ప్రపంచస్థాయి ప్రమాణాలతో ప్రజల ముందుకు**
**-120 పడకలతో తల్లి పిల్లలకు 24 గంటలు మెరుగైన వైద్య సేవలు**
**-ఖమ్మం గుమ్మం లో వెలసిన అంకుర నూతన హాస్పిటల్**
**-మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
అత్యుత్తమ,ఆధునాతన,నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అందించేందుకు నూతన హంగులతో రూపు దిద్దుకున్నఅంకుర ఆసుపత్రి ప్రజల ముందుకు వచ్చిందని రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ,రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ,ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి పేర్కొన్నారు.ఖమ్మంలోని గొరిల్లా పార్క్,సీక్వెల్ రిసార్ట్స్ సమీపంలో అధునాతన హంగులతో నూతనంగా నిర్మించిన అంకుర హాస్పటల్ ను బుధవారం రాష్ట్ర వ్యవసాయ చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర రెవెన్యూ, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి లు అట్టహాసంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్త్రీలు,పిల్లలకు సంబంధించిన అంశాల్లో అంకుర ఆసుపత్రి ప్రత్యేకమైన వైద్య చరిత్ర కలిగి ఉందని తెలిపారు.అంకురా హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ దేశవ్యాప్తంగా తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలతోపాటుగా మహారాష్ట్ర ఒడిస్సా రాష్ట్రాల్లో ప్రపంచస్థాయి ప్రమాణాలతో 14 కేంద్రాల్లో వైద్యసేవలు అందించడం గొప్ప శుభ పరిణామం అని పేర్కొన్నారు. నాణ్యమైన వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం పట్ల నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు.వైద్య సేవలలో ఖమ్మం జిల్లాకు ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉందని,హైదరాబాద్ తర్వాత అంతటి కీర్తిని ఖమ్మం పొందిందని, వైద్య రంగంలో ఖమ్మం హెల్త్ హబ్ గా తలపిస్తుందన్నారు.వైద్య రంగంలో అంకుర హాస్పిటల్ చేస్తున్న సేవలు మరువు రానివ్వని,దశాబ్దాల కాలంగా హాస్పటల్ యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సామాజిక సేవ ను తలపించే విధంగా వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడం హర్ష దాయకం అన్నారు.ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్ మాట్లాడుతూ... అన్నీ బ్రాంచిల్లో మొత్తం 1800 పడకలు ఉన్నాయని, అందులో భాగంగా ఎన్నో సంవత్సరాలుగా ఖమ్మంలో విశిష్ట సేవలు అందిస్తున్న అంకుర ఆసుపత్రి రోగులకు మెరుగైన సౌకర్యాలు అందించాలన్న ఉద్దేశంతో నూతన భవనంలో 120 పడకల ఆసుపత్రిగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సరికొత్త అత్యాధునిక సాం కేతికతతో అన్నీ వయస్సుల మహిళలు, పిల్లల ఆరోగ్య సంరక్షణను అందించడానికి అంకుర బృందం నిరంతరం శ్రమిస్తుందన్నారు. డిజిటల్ పద్ధతిలో అంకుర సేవలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.ఖమ్మంలో 24 పడకల ఎన్ఐసీయు (నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్)18 పడకల పీఐసీయు (పీడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) ఉన్నాట్లు తెలిపారు.వాటిద్వారా అకాల, నవజాత శిశువులకు అవసరమయ్యే అత్యంత క్లిష్టమైన సంరక్షణను అందించనున్నట్టు తెలిపారు. తమ ఆసుపత్రిలో నిపుణులైన శిశువైద్యులు, ప్రసూతి వైద్యులు,గైనకాలజిస్టు, శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది క్లిష్టమైన సంరక్షణ సేవలు అందించేందుకు.24 గంటలు అందుబాటులో ఉంటారన్నారు.ఖమ్మంలో కేంద్రంలో 3ఎం ఫెర్టిలిటీ సౌకర్యం ఉందన్నారు. సం తానోత్పత్తి విషయంలో ప్రపంచ సగటులను అధిగమించి అధిక విజయాల రేటును అంకుర కలిగి ఉందన్నారు.ఖమ్మంలో ఈ సదుపాయం ఉండటం అనేది ఇన్ఫెర్టిలిటీ నివారణలు కోరుకునే దంపతులకు ఒక వరంలా మారనుందన్నారు.ఖమ్మంలో ఏర్పాటు చేసిన కేంద్రం ద్వారా చైల్డ్- ఫ్రెండ్లీ, మహిళలు, గర్భిణీ స్త్రీలకు ప్రశాం తమైన వాతావరణంలో వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు.గర్భిణీ స్త్రీలు విలాసవంతమైన సౌకర్యవంతమైన సూట్లు,ఆధునాతన పిండం ఔషధ సంరక్షణ,అధిక-నాణ్యత గల ప్రినేటల్,పెరినాటల్ కేర్ సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు.చైల్డ్ బర్తింగ్ క్లాసెస్,గర్భిణీ స్త్రీలకు యోగా,ఆహారం,బ్రెస్ట్ ఫీడింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలు తమ ఆసుపత్రిలో ఉన్నాయన్నారు.ఈ కార్యక్రమంలో అంకుర అసుపత్రి డైరెక్టర్ డాక్టర్ రాకేష్ చల్లగుళ్ల, మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ,హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వ విజయబాబు,గిడ్డంగుల సంస్థల చైర్మన్ రాయల నాగేశ్వరరావు,మాజీ ఎమ్మెల్యే కొండ బాల కోటేశ్వరరావు,ఖమ్మం మేయర్ పోనుకొల్లు నీరజ, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ వి.సుబ్బారావు, కార్పొరేటర్ కర్నాటి కృష్ణ ,క్లస్టర్ మెడికల్ హెడ్ డాక్టర్ దుర్గాప్రసాద్,మెడికల్ డైరెక్టర్ సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

# ప్రతి అర్హుడికి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**
**-రఘునాథపాలెం లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి తుమ్మల**



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :**
రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు అర్హులందరికి అందేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్,సహకార, చేనేత,జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.బుధవారం మంత్రి, రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాలలో పర్యటించి అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. రఘునాథపాలెం మండలంలో మంత్రి పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్. ఈ.జి.ఎస్. నిధులు రూ. 14 లక్షలతో మంగ్యాతండాలో చేపట్టిన (3 ) అంతర్గత సి.సి. రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు, రూ. 14 లక్షలతో కె.వి. బంజరలో చేపట్టిన (2 ) అంతర్గత సి.సి. రోడ్డు నిర్మాణ పనులకు, రూ. 29 లక్షలతో మూల గూడెంలో చేపట్టిన (4) అంతర్గత సి.సి. రోడ్డు, డ్రైయిన్ల నిర్మాణ పనులకు శంఖుస్థాపనలు చేసారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ, రఘునాథపాలెం మండలం వ్యాప్తంగా ఇల్లు లేని, గుడిసెలు, రేకుల షెడ్డులలో ఉంటున్న పేదల జాబితాను తీసుకోవాలని, ముందస్తుగా నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకోవడం జరుగుతుందని, దశల వారీగా ఇండ్లు లేని వారందరికీ ఇండ్లు అందేలా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.రఘునాథపాలెం మండలంలో 72 అంగన్వాడి కేంద్రాలకు సొంత భవనాలు ఉండాలని, పెండింగ్ లేకుండా అంగన్వాడి భవన నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని, కొత్త భవనాలు లేని కేంద్రాలకు ప్రతిపాదన సమర్పించాలని, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు.2 లక్షల కంటే ఎక్కువ రుణాలు ఉన్న రైతులకు షెడ్యూల్ ప్రకటించి రుణమాఫీ పూర్తి చేస్తామని మంత్రి అన్నారు.అర్హులైన ప్రతి రైతుకు రుణమాఫీ పథకం అందుతుందని ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. గ్రామాలలో చేపట్టిన రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో పూర్తి చేయాలని,నీళ్లు రోడ్డుపై నిలవకుండా డ్రైయిన్లు కూడా నిర్మిస్తున్నామని,వర్షపు నీరు నేరుగా డ్రైయిన్లకు వచ్చే విధంగా రోడ్ల నిర్మాణం పక్కాగా జరగాలని మంత్రి అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ-2024 నియామక పత్రాలకు బయలుదేరిన అభ్యర్థులు

**-బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి**

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
రాష్ట్ర వ్యాప్తంగా డిఎస్సీ-2024లో ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందించేందుకు గాను బుధవారం హైద్రాబాదు ఎల్బీ స్టేడియంలో ఏర్పాటు చేసిన




కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు అభ్యర్థులకు నియామక పత్రాలు అందజేయనున్న సందర్భంగా హనుమకొండ జిల్లా నుండి ఎంపికైన (169) మంది అభ్యర్థులకు ఏర్పాటు చేసిన 4 ఆర్.టి.సి బస్సులను అదనపు కలెక్టర్ వెంకటరెడ్డి హనుమకొండ కలెక్టరేట్ ఆవరణలో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి కె.వాసంతి, విద్యాశాఖ అధికారులు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**-సిపి సునీల్ దత్**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం:**
పోలీస్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో బుధవారం పోలీస్ పరేడ్ మైదానంలో బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయానికి ప్రతీక అయిన



బతుకమ్మ పండుగ వేడుకల సందర్భంగా పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తన సతీమణి నిషిత శర్మ గౌరమ్మకు పూజ చేసి ప్రారంభించారు. పోలీస్ కుటుంబాలు బతుకమ్మలను వివిధ రకాల పూలతో పేర్చి రంగు రంగుల బతుకమ్మలుగా సుందరంగా పేర్చారు.పెద్ద ఎత్తున బతుకమ్మలను మహిళలు తీసుకొచ్చి ఒకే చోట ఉంచి పాటలు పాడుతూ చప్పట్లను వేస్తూ, కోలాటాలు ఆడి ఆనందంగా జరుపుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో రావడంతో పరేడ్ గ్రౌండ్స్ కోలాహలంగా మారింది.కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ అడ్మిన్ నరేష్ కుమార్,అడిషనల్ డీసీపీ ప్రసాద్ రావు,ఏసీపీలు రవి,సాంబరాజు,నర్సయ్య, ఆర్ ఐ లు కామరాజు,శ్రీశైలం,సురేష్,ఏ ఓ అక్తరూనీసాబేగం,సిఐలు రాజీరెడ్డి, సతీష్, ఉదయ్ కుమార్,రమేష్,రాజు పాల్గొన్నారు.

## ఖమ్మం తెలంగాణ భవన్,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లో ధూమ్ దామ్ బతుకమ్మ సంబరాలు

**-అమ్మవారి అవతారంలో రూపొందించిన భారీ బతకమ్మ**

**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో**
ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బతుకమ్మ పండుగ 7వ రోజైన వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి పువ్వాడ పిఏ రవి కిరణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహిళల హృదయాల్లో ఆనందం నింపుతూ బతుకమ్మ పండుగను ఘనంగా జరుపుబడ్డాయి. ఈ వేడుకలో మహిళలు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ,బతుకమ్మ పండుగకు



ప్రత్యేకమైన ప్రాధాన్యతను చూపలని,"బతుకమ్మ పండుగ మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక. ఈ పండుగను ఘనంగా జరుపుకోవడం మనందరికీ గర్వకారణం. మహిళల ఆనందం మన సమాజానికి శక్తినిస్తుంది" అని అన్నారు. ఈ వేడుకలో మహిళలు తమ బతుకమ్మలను అందంగా అలంక రించి,పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

-పాల్గొన్న కలెక్టర్ సత్య శారదా దేవి...



**తరంగాలు/హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ కలెక్టర్ కార్యాలయం ప్రాంగణంలో జిల్లా అధికారుల సంఘం,టీఎన్జీవోస్,టీజీఓస్ వివిధ ఉద్యోగ సంఘాల ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల నుండి మహిళా ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చి తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొని వచ్చి శాఖల వారీగా కేటాయించిన స్థలాలలో ఉంచి ఉత్సాహంగా బతుకమ్మ ...బతుకమ్మ... ఉయ్యాలో... అంటూ లయబద్ధంగా పాటలు పాడుతూ ఘనంగా బతుకమ్మ ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ శ్రీమతి సత్య శారదా దేవి ఐఏఎస్ మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని విధంగా పూలతో ప్రకృతిని ఆరాధించే పండగ బతుకమ్మ పండుగ అని, ప్రత్యేకించి తెలంగాణలో మహిళలు జరుపుకునే అతిపెద్ద పండుగ అని తెలిపారు. వివిధ శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి అన్ని శాఖల మహిళా ఉద్యోగులతో ఉత్సాహంగా బతుకమ్మ పాటలు పాడుతూ వారితో కలిసి బతుకమ్మ ఆట ఆడి ఉత్సాహంగా సంబరాలు జరుపుకున్నారు. వరంగల్ టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జల రామ్ కిషన్ మాట్లాడుతూ ఆనవాయితీగా ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా జిల్లాలోని అన్ని శాఖల మహిళా ఉద్యోగ మహిళలందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఉత్సవాలను విజయవంతం చేసినందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అందరికీ సద్దుల బతుకమ్మ మరియు దసరా శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా అన్ని శాఖల నుండి తీసుకువచ్చిన బతుకమ్మలను సందర్శించి ఉత్తమ బతుకమ్మలను ఎంపిక చేసి బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,ఆర్డీవో కృష్ణవేణి, టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షులు గజ్జెల రామ్ కిషన్,జడ్ పి సి ఓ రామ్ రెడ్డి, డి ఎం హెచ్ ఓ డాక్టర్ వెంకటరమణ, జిల్లా పశు వైద్య శాఖ అధికారి డాక్టర్ బాలకృష్ణ, ట్రెజరీ అధికారి పార్థసారథి,డి ఆర్ డి ఓ కౌసల్య,డి డబ్లు ఓ హైమావతి, మెప్మా రేణుక, TG జిల్లా బాధ్యులు ఫణి కుమార్, టి ఆర్ ఈ ఎస్ ఎస్ ఏ బాధ్యులు ఇక్బాల్,రాజ్ కుమార్,రియాజ్, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి గాదే వేణుగోపాల్, కోశాధికారి పాలకుర్తి సదానందం,సహ అధ్యక్షులు హేమా నాయక్, టీఎన్జీవోస్ జిల్లా బాధ్యులు గద్దల రాజు, వంశీ, దుర్గారావు మధుచంద్ర,శంకేష్ రాజేష్, పాలకుర్తి మధు రజనీకాంత్,రామకృష్ణ, చిరంజీవి, కిరణ్ కుమార్, గణేష్,కుమార్,సుమన్ జిత్ర, దేవేందర్, ఆనంద్ రావు యూసఫ్,రాజేశ్వరి,శ్వేత,శ్రీ కల, ప్రియాంక, రమాదేవి, నాల్గవ తరగతి ఉద్యోగులు భాను ప్రకాష్, మల్లేశం, మనీలా తదితర ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.


# గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా బుర్ర లక్ష్మణ్ గౌడ్



**తరంగాలు/భూపాలపల్లి ప్రతినిధి**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని మండల కేంద్రం గౌడ సంఘం నూతన అధ్యక్షులుగా బుర్ర లక్ష్మణ్ గౌడ్ ఎన్నికైన సందర్భంగా భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ను మర్యాదపూర్వకంగా కలసి బోకే ఇచ్చి శాలువాతో సన్మానించడం జరిగింది.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ చిట్యాల గౌడ సంఘం అధ్యక్షులు లక్ష్మణ్ కు అభినందనలు తెలియజేస్తూ సంఘాన్ని బలోపేతంలో నడిపించాలని నా సహాయ సహకారాలు మీకు ఉంటాయని శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో చిట్యాల కాంగ్రెస్ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి,టేకుమట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కోటగిరి సతీష్ గౌడ్,జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి దొడ్డికిష్టయ్య యూత్ మండల అధ్యక్షులు అల్లకొండ కుమార్,బీసీసెల్ మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య,టౌన్ యూత్ అధ్యక్షులు అల్లం రాజు,మాజీ ఎంపీటీసీ సర్వ శరత్,గౌడ సంఘండైరెక్టర్ బుర్ర రాజకుమార్ పాల్గొన్నారు.

# సరస్వతి మాతగా భద్రకాళి అమ్మవారు





**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రీ భద్రకాళి దేవీ శరన్నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఏడవ రోజు కార్యక్రమాలలో భాగంగా ఉదయం గంటలు 04-00లకు అర్చకులు నిత్యాహ్నికం నిర్వర్తించి అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించడానికి ఆంగీకార ప్రార్థన జరిపి సూచన వచ్చిన వెంటనే అమ్మవారిని సరస్వతీమాతగా అలంకరించి పూజారాధనలు జరిపారు.ఈ రోజు అమ్మవారు సాధకుడి బుద్ధిలోకి ప్రవేశిస్తుంది. సరస్వతీ మాతగా అలంకరింపబడిన అమ్మవారి దర్శనం వల్ల సాధకుడికి సకల విద్యలు సమకూరుతాయని ఆలయ ప్రధాన అర్చకులు భద్రకాళి శేషు తెలిపారు.అనంతరం అమ్మవారికి రథసేవ జరిపారు. శరీరాన్ని రథంతో పోలుస్తారు. రథసేవలో సేవింపబడుతున్న అమ్మవారి రథాన్నిలాగితే ఈ జీవన రథం అనేది బాగా సాగుతుందని నమ్మకం. అందుకు అనేకమంది భక్తులు పోటీపడుతూ రథాన్ని లాగారు.నవరాత్ర కల్పాన్ననుసరించి కాళరాత్రి,రక్త బీజహా దుర్గా క్రమంలో అమ్మవారికి పూజారాధనలు జరిపారు.

నేడు మహాష్టమి (దుర్గాష్టమి) భద్రకాళి అమ్మవారి జన్మోత్సవం. ఆదిపరాశక్తి భద్రకాళిగా కోటి యోగిని గణములతో ప్రాదుర్భావం చెందిన రోజు బతుకమ్మ కూడా దుర్గాష్టమినాడే జన్మించిందని ఆనాడే చద్దులు చేయడమనేది తరతరాలుగా వస్తున్న సంప్రదాయం. బుధవారం కార్యక్రమాలకు యాదా సత్యదీప్-ప్రవల్లి దంపతులు,కటకం సత్యనారాయణ-రంగమణి దంపతులు, కటకం సాయినీలేష్,రామా రాకేశ్-రమ్య దంపతులు,ఆకవరం వెంకట్ రెడ్డి-సృజన దంపతులు,సాయి మణికంఠ రెడ్డి,సోమనరసింహా రెడ్డి-పున్రెడ్డి కృష్ణా రెడ్డి -రజని దంపతులు, బుచ్చమ్మ,బొల్లమ్ వెంకటేశ్వర్లు-సునీత దంపతులు, డాక్టర్ సనత్ కుమార్,డాక్టర్ సాహితి రమ్య,డాక్టర్ వైష్ణవి, పింగిలి పవన్ రెడ్డి - శ్రీలత దంపతులు,డాక్టర్ ప్రణీత్ కుమార్, డాక్టర్ రూపశ్రీ దంపతులు ఉభయ దాతలుగా వ్యవహరించారు. ఉబయ దాతలకు పూజానంతరం అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు ఆందజేశారు.బుధవారం ఆలయాన్ని సందర్శించిన ప్రముఖులలో ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య తదితరులు ఉన్నారు.అనంతరం సాయంకాలం ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఎంతో అలరించాయి. భద్రకాళి భక్త సేవా సమితి ఆధ్వర్యంలో భక్తులకు ఉదయం నుండి రాత్రి వరకు ప్రసాద వితరణ జరిపారు.

# మహారాష్ట్రకు చెందిన అంతర్ రాష్ట్ర ముఠాలను పట్టుకున్న పోలీసులు







**కుత్బుల్లాపూర్, తరంగాలు**
సీసీఎస్ మాదాపూర్ మరియు బాలానగర్ పోలీసుల సమన్వయంతో మహారాష్ట్రకు చెందిన రెండు పేరుమోసిన అంతర్ రాష్ట్ర ముఠాలను పోలీసులు పట్టుకున్నారు. ఈ ముఠాలు ఇళ్లలో దొంగతనాలకు పాల్పడేవి. ముఠాలో మొత్తం 6 మంది సభ్యులు ఉండగా, ముగ్గురు నిందితులు మియాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మక్తా వద్ద పట్టుబడ్డారు. మిగిలిన ముగ్గురు నిందితులు రైల్వే స్టేషన్, గుండ్లపోచంపల్లి, పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ సమీపంలో వాహనాల తనిఖీ మరియు పెట్రోలింగ్ సమయంలో పట్టుబడ్డారు. విచారణలో నిందితులు స్వచ్ఛందంగా ఈ నేరాలు చేసినట్లు అంగీకరించారు. అన్ని చట్టపరమైన లాంఛనాలు పూర్తయిన తర్వాత వారిని సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులు అరెస్టు చేసి రిమాండ్ కు తరలించారు.

# ట్రాక్టర్ ను ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు





-ఇద్దరికి తీవ్ర గాయాలు,10 మందికి స్వల్ప గాయాలు

**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ట్రాక్టర్ ను ఆర్టీసీ బస్సు ఢీకొట్టడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడిన ఘటన వరంగల్ జిల్లా,వర్ధన్నపేట మండలం, కట్ర్యాల గ్రామంలో బుధవారం చోటు చేసుకుంది.వివరాల్లోకి వెళ్తే,తొర్రూరు నుంచి వరంగల్ కు వెళ్తున్న ఆర్టీసీ బస్సు, కట్ర్యాల గ్రామ శివారులోని పెట్రోల్ బంక్ సమీపంలో ట్రాక్టర్ ను బలంగా ఢీకొట్టింది. ఇల్లంద వైపుగా వెళ్తున్న ట్రాక్టర్, పెట్రోల్ బంకులోకి వెళ్తుండగా అటుగా వస్తున్న ఆర్టీసీ బస్సు తీవ్ర వేగంతో గట్టిగా ఢీకొట్టింది. దాంతో ట్రాక్టర్ రెండు ముక్కలైంది. ఇంజిన్ భాగం తెగి రోడ్డు పక్కకు పడిపోయింది. బస్సు ముందు అద్దాలు కూడా పగిలిపోయాయి. ప్రమాదం జరిగిన బస్సులో 30 మంది ప్రయాణికులున్నారు. ఈ దుర్ఘటనలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ (మధు, హన్మకొండ), ట్రాక్టర్ డ్రైవర్ (సుంకరి. శ్రీను(50)) తీవ్రంగా గాయపడడంతో వారిని ఎంజీఎంకు తరలించారు. మరో 10 మందికి స్వల్ప గాయాలయ్యాయి. బస్సు డ్రైవర్ అతివేగంతో నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని,బస్సు డ్రైవర్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని, సుంకరి.శ్రీను కుమార్తె నీరటి మౌనిక ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై చందర్ తెలిపారు.

# దైవచింతనను అలవర్చుకోవాలి

- గుర్రం కేశవులు



**హైదరాబాద్ తరంగాలు**
ప్రతి ఒక్కరూ దైవచింతన అలవర్చుకోవాలని ఆమనగల్లు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కరుణశ్రీ కేశవులు దంపతులు కోరారు. హైదరాబాద్‌లోని కర్మన్ గట్టు పద్మా నగర్ కాలనీలో శ్రీ దుర్గా భవాని దేవాలయాన్ని బుధవారం ఉదయం సందర్శించారు. దేవి నవరాత్రుల సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు ఆలయ మర్యాదలతో సత్కరించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దైవ ఆధ్యాత్మిక కార్యక్రమాలు సమాజ శాంతికి దోహదపడతాయని కేశవులు తెలిపారు. ఈ పూజా కార్యక్రమాలలో కండె గోపాల్, బిక్కుమాండ్ల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కి ముందస్తుగా దసరా శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ సర్పంచ్ లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి, రైతు కో ఆర్డినేటర్ జోగు వీరయ్య, గంప శ్రీనివాస్ గుప్తా, శాలువ పూలమాలతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఒడిదుడుకుల్లో అంతర్జాతీయ మార్కెట్లు


### స్వల్పంగా తగ్గిన బంగారం రేట్లు



**న్యూఢిల్లీ**
అంతర్జాతీయ ప్రభావంతో బులియన్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం పడుతోంది. దీని ప్రభావంతో మొన్నటి వరకు భారీ స్థాయిలో ఒడిదుడుకులకు గురైన ప్రపంచంవ్యాప్తంగా ఎఫెక్ట్ పడుతోంది. మార్కెట్‌లు ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న మార్కెట్ ఇప్పుడు కాస్త స్థిమితపడింది. ప్రస్తుతం ఔన్స్ బంగారం ధర 2,654 డాలర్ల వద్ద కొనసాగుతోంది. మన దేశంలో ఈ రోజు 10 గ్రాముల స్వచ్ఛమైన పసిడి (24 క్యారెట్లు) ధర 760 రూపాయలు, ఆర్నమెంట్ గోల్డ్ (22 క్యారెట్లు) ధర 700 రూపాయలు, 18 క్యారెట్లు రెట్ల బంగారం రేటు 570 రూపాయల చొప్పున తగ్గింది. వెండి రేటు 2000రూపాయలు తగ్గింది.
హైదరాబాద్ మార్కెట్‌లో 10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,690 వద్దకు; 22 క్యారెట్ల బంగారం ధర 70,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,520 వద్దకు చేరింది. కిలో వెండి ధర హైదరాబాద్ మార్కెట్‌లో 1,00,000 గా ఉంది. ఏపీ, తెలంగాణవ్యాప్తంగా ఇదే ధర అమల్లో ఉంది.విజయవాడలో10 గ్రాముల 24 క్యారెట్ల బంగారం ధర 76,690 వద్దకు; 22 క్యారెట్ల ఆర్నమెంటు బంగారం ధర ? 70,300 వద్దకు; 18 క్యారెట్ల బంగారం ధర 57,520 వద్దకు చేరింది. ఇక్కడ కిలో వెండి ధర 1,00,000 గా ఉంది. విశాఖపట్నం మార్కెట్‌లో బంగారం, వెండికి విజయవాడ రేటే అమలవుతోంది.

## కాశ్మీర్‌లో ఉగ్రవాదుల ఘాతుకం

### కిడ్నాప్ చేసిన జవాన్లలో ఒకరి హతం



**శ్రీనగర్**
అనంత్‌నాగ్ జిల్లాలో ఇద్దరు ఆర్మీ జవాన్లను ఉగ్రవాదులు మంగళవారం కిడ్నాప్ చేశారు. భద్రతా దళాలు కిడ్నాప్ అయిన ఆర్మీ జవాన్ల కోసం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. కిడ్నాప్‌కు గురైన ఇద్దరు జవాన్లలో అహ్మద్ భట్ అనే జవాన్ ఉగ్రవాదుల నుంచి తప్పించుకున్నారు. బుధవారం సెర్చ్ ఆపరేషన్‌లో అనంత్‌నాగ్ జిల్లాలోని ఉత్రాసులోని సాంగ్లాన్ అడవి ప్రాంతంలో భద్రతా దళాలకు బుల్లెట్ గాయాలతో అహ్మద్ భట్ కనిపించారు. దీంతో ఈ జవాన్‌ని వెంటనే చికిత్స కోసం భద్రతా సిబ్బంది ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్య పరిస్థితి నిలకడగానే ఉందని ఆర్మీ అధికారి తెలిపారు. కిడ్నాప్‌కు గురైన మరో జవాన్ మృతి చెందారు. మృతి చెందిన జవాను శరీరంపై బుల్లెట్ గాయాలు ఉన్నట్లు తెలిసింది. ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ఃూగా, ఉగ్రవాదులను మట్టుబెట్టే ప్రయత్నంలో భాగంగా భారత ఆర్మీ జమ్మూ కాశ్మీర్ పోలీసులు, కజ్వాన్ అటవీ ప్రాంతంలో కెకర్నాగ్‌లో అక్టోబర్ 8వ తేదీన సెర్చ్ ఆపరేషన్స్ చేపట్టాయని శ్రీనగర్ చెందిన చినార్ ఆర్మీ బృందం ఎక్స్‌లో పోస్టు చేసింది. ఈ ఆపరేషన్‌లో ఉగ్రవాదులు ఇద్దరు జవాన్లను కిడ్నాప్ చేశారని ఆర్మీ తెలిపింది.

## ఎన్నికల హామీలను ఎగ్గొట్టిన కాంగ్రెస్

### -హామీలకు పైసలు లేకున్నా మూసీ ముచ్చటేందో
### -రేవంత్ సర్కార్‌పై కెటిఆర్ విమర్శలు



**హైదరాబాద్,**
అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేసేందుకు పైసలు లేవంట.. కానీ మూసీ ప్రక్షాళన కోసం రూ. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తాడంట.. అని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. కాంగ్రెస్ సీనియర్ లీడర్ మహమ్మద్ అలావుద్దీన్ పటేల్ సహా ఆయన అనుచరులు తెలంగాణ భవన్‌లో కేటీఆర్ సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. కేసీఆర్ జాబ్ పోగొట్టండి. మీకు ఏడాది లో 2 లక్షల ఉద్యోగాలంటూ రాహుల్ గాంధీ అశోక్ నగర్‌కు వచ్చి ఇది నా గ్యారంటీ అని హామీ ఇచ్చాడు. కానీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డికి తప్ప తెలంగాణ యువతకు ఉద్యోగాలు రాలేదని కేటీఆర్ తెలిపారు. మహిళలకు రూ. 2500 ఇస్తా అన్నాడు. కోటి 60 లక్షల మంది మహిళలు రూ. 2500ల కోసం వేచి చూస్తున్నారు. వృద్ధులకు రూ. 4 వేలు అన్నాడు. ఇంట్లో ఇద్దరికీ పింఛన్ అన్నాడు. ఒక్కరికన్నా వచ్చిందా? అంటే లేనే లేదు. ఉన్న రైతు బంధు, ఉన్న పింఛన్ కూడా వస్తలేదు. వాళ్లు 420 హామీలు ఇచ్చారు. ఇప్పుడు ఏమైనయ్ అంటే సమాధానం చెబుతలేదు. కళ్యాణ లక్ష్మి పేరుతో తులం బంగారం ఇస్తా అన్నాడు. తులం ఇనుము కూడా ఇవ్వడని కేటీఆర్ విమర్శించారు. సంక్షేమ పథకాల కోసం పైసలు ఇస్తే మీరు కమీషన్‌లు ఇవ్వరు కదా? అదే మూసీ ప్రాజెక్ట్ అయితే లక్షా కోట్లు మింగొచ్చు. రాహుల్ గాంధీ, వాళ్ల బావకు కోట్ల రూపాయలు దోచి పెట్టొచ్చు.

## మా తొలి ప్రాధాన్యం కాశ్మీర్‌కు రాష్ట్ర హోదానే

### -అధికారం చేపట్టగానే దీనిపైనే తీర్మానిస్తాం
### -కాబోయే సిఎం ఒమర్ అబ్దుల్లా ప్రకటన



**శ్రీనగర్,**
జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ గెలుపు అనంతరం సీఎంగా ఒమర్ అబ్దుల్లా బాధ్యతలు చేపడతారని నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లా ప్రకటించిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పార్టీ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా మాట్లాడుతూ.. జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పాటైన వెంటనే జమ్మూ-కశ్మీర్‌కు రాష్ట్ర హోదా ఇవ్వాలనే తీర్మానాన్ని ప్రధానికి సమర్పిస్తామన్నారు. నియోజకవర్గాల పునర్విభజన, ఎన్నికలు, రాష్ట్ర హోదా వరుసగా ఉంటాయన్నారు. కొందరు నేతలు జమ్మూకశ్మీర్‌ను దిల్లీతో పోల్చడంపై ఆయన మండిపడ్డారు. కశ్మీర్‌ను దిల్లీతో పోల్చవద్దని..ఎందుకంటే దేశ రాజధానికి రాష్ట్ర హోదా ఇస్తామని ఎవరూ చెప్పలేదన్నారు. కానీ కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని, హోంమంత్రి, భాజపా సీనియర్ మంత్రులు చెప్పారని పేర్కొన్నారు. 2019 వరకు జమ్మూకశ్మీర్ రాష్ట్రంగానే ఉందన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. కశ్మీర్‌లో శాంతిని నెలకొల్పడం, అభివృద్ధికి బాటలు వేయడం కోసం రాష్ట్ర హోదా తప్పనిసరి అని పేర్కొన్నారు. కశ్మీర్‌లో ఉన్న రాజకీయ పార్టీలను భాజపా లక్ష్యంగా చేసుకొని.. బలహీనపరచడానికి ప్రయత్నించిందని దుయ్యబట్టారు. కానీ ఆ పార్టీ ఎత్తులు ఫలించలేదన్నారు. ముఖ్యమంత్రిగా తన పేరును తన తండ్రి ప్రకటించడంపై ఒమర్ అబ్దుల్లా స్పందిస్తూ.. నేషనల్ కాన్ఫరెన్స్ శాసనసభా పక్ష సమావేశం అనంతరం మిత్రపక్షాలతో చర్చలు జరిపి ఈవిషయంపై నిర్ణయం తీసుకుంటామన్నారు. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతోపాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా మారిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలన్నది ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లా కూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్నంతవరకూ జమ్మూకశ్మీర్ అసెంబ్లీలో అడుగుపెట్టబోనని అన్న ఒమర్.. యూటర్న్ తీసుకొని, అసెంబ్లీ ఎన్నికల్లో రెండు నియోజకవర్గాల నుంచి పోటీ చేసి విజయం సాధించారు. కశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించే వరకు తన ప్రయత్నాన్ని విరమించుకోనని పట్టుదలతో ఉన్నారు.

## ఎస్సీ వర్గీకరణ చేయకుండా డిఎస్సీ నియామకాలు

### -ప్రభుత్వ తీరుకు నిరసనగా ఎమ్మార్పీఎస్ ఆందోళన
### -ఇందిరాపార్క్ వద్ద మందకృష్ణను అడ్డుకున్న పోలీసులు



**హైదరాబాద్,**
డిఎస్సీలో ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయకపోవడాన్ని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్ రాష్ట్రవ్యాప్తంగా బుధవారం ఆందోళన చేపట్టింది. ఈ క్రమంలో నగరంలో ఆందోళనకు దిగిన ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగను పోలీసులు అరెస్ట్ చేశారు. ఎస్సీ వర్గీకరణను అమలు చేయకుండా డీఎస్సీ ద్వారా టీచర్ ఉద్యోగాల పోస్టులను భర్తీ చేయడాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో బుధవారం ఇందిరాపార్క్ ధర్నా చౌక్ నుంచి మాదిగల నిరసన ప్రదర్శన చేపట్టారు. దీంతో ఈ నిరసనను పోలీసుల అడ్డుకున్నారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగతో పాటు, పలువురు ఎమ్మార్పీఎస్ నేతలను అదుపులోకి తీసుకున్నారు. ఈ క్రమంలో ఇందిరాపార్క్ వద్ద ఎమ్మార్పీఎస్ నేతలు, పోలీసులకు మధ్య వాగ్వివాదం తోపులాట ఉద్రిక్తతకు దారి తీసింది. ఇందిరాపార్క్ ధర్నాచౌక్ నుంచి లోయర్ ట్యాంక్ బండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించ తలపెట్టిన మాదిగల నిరసన ధర్నాను పోలీసులు అడ్డుకున్నారు. అరెస్ట్ చేసిన ఆందోళనకారులను నగరంలోని వివిధ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాట్లాడుతూ.. ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి స్పందించి మాదిగలకు డీఎస్సీ ద్వారా వచ్చే ఉద్యోగాలను కల్పించిన తర్వాతే నియామక పత్రాలు అందజేయాలని డిమాండ్ చేశారు. అలా కాకుండా ముందుగానే నియామక పత్రాలు అందజేయడం వల్ల మాదిగలు అన్యాయానికి గురయ్యే ప్రమాదం ఉందని ఆరోపించారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో నూతనంగా చేపట్టే ఉద్యోగ నియామకాల్లో రిజర్వేషన్లు పాటించాలంటూ శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నేతలను, కార్యకర్తలు ఉద్యమ కారులను అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేయలేదా అని ప్రశ్నించారు. అలాగే ర్యాలీలు నిర్వహిస్తున్న వారిని అడ్డుకొని అరెస్ట్ చేయడం దారుణమంటూ మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ చేయకుండానే ఉద్యోగాల భర్తీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేగవంతం చేశారని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం నమ్మక ద్రోహం చేసిందని.. మాదిగలను నట్టేట ముంచుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మాదిగల పట్ల ఎనలేని ప్రేమ ఉన్నట్లు రేవంత్ రెడ్డి మాట్లాడుతూ ఆచరించడం లేదని.. మాలల పక్షాన నిలుస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి మాలలకు కొమ్ము కాస్తూ మాదిగలకు ద్రోహం చేస్తున్నారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో పీసీసీ చీఫ్‌గా మాదిగలకు తక్కువ సీట్లు ఇచ్చి.. మాలలకు ఎక్కువ టికెట్లు ఇచ్చారని మండిపడ్డారు. శాసనసభ ఎన్నికల్లో మాదిగలకు నాలుగు సీట్లు తగ్గడానికి కారణం రేవంత్ రెడ్డి అని ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణను తొలుత దేశంలో అమలు చేసే రాష్ట్రంగా తెలంగాణ నిలుస్తుందని చెప్పారని గుర్తుచేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన అర్ధ గంటకే రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. నోటిఫికేషన్ ఇచ్చిన ఉద్యోగాలకు కూడా ఎస్సీ వర్గీకరణ అమలు చేస్తామని చెప్పారని తెలిపారు. అయితే రెండు నెలలు కాకముందే రేవంత్ రెడ్డి మాదిగలకు వెన్నుపోటు పొడిచారని మందకృష్ణ విరుచుకుపడ్డారు.

## దసరా బస్సుల్లో ప్రత్యేక చార్జీలు

### -వెల్లడించిన ఆర్టీసీ ఎండి సజ్జన్నార్



**హైదరాబాద్,**
పండుగ వేళ ప్రయాణికులకు టీజీఎస్‌ఆర్టీసీ యాజమాన్యం షాకింగ్ న్యూస్ చెప్పింది. దసరా వేళ స్పెషల్ బస్సుల పేరుతో ప్రయాణికుల జేబులకు చిల్లు పెట్టేందుకు సిద్ధమైంది. దసరా రద్దీ దృష్ట్యా స్పెషల్ బస్సులు నడుపుతున్నామని ప్రకటించిన ఆర్టీసీ.. ఆ బస్సుల్లో ప్రత్యేక ఛార్జీలు ఉంటాయని స్పష్టం చేసింది. దసరా రద్దీ నేపథ్యంలో ప్రత్యేకంగా 6,300 బస్సులు నడుపుతున్నామని ఆర్టీసీ ఎంపీ సజ్జనార్ ప్రకటించారు. అలాగే మహాలక్ష్మి స్కీమ్ కింద మరో 600 బస్సులను అదనంగా నడిపిస్తున్నామన్నారు. అయితే స్పెషల్ బస్సుల్లో అదనపు ఛార్జీలు ఉంటాయని సజ్జనార్ స్పష్టం చేశారు. రిటర్న్ జర్నీలో ఖాళీగా బస్సులు రావాల్సి ఉంటుందని.. అందుకే కొంత ఛార్జీలు పెంచడం జరిగిందని సజ్జనార్ వివరించారు.ఇప్పటికే కొన్ని బస్సులు నడుస్తున్నాయని.. గురువారం నుంచి మొత్తం బస్సులను నడిపిస్తామని ఆర్టీసీ ఎండీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ఈ స్పెషల్ బస్సులు అందుబాటులో ఉంటాయని చెప్పారు. అయితే, మహాలక్ష్మి పథకంలో భాగంగా ఫ్రీ జర్నీ చేసే మహిళలు తప్పకుండా తమ ఆధార్ కార్డు చూపించాలని స్పష్టం చేశారు. కార్డు చూపించకుండా ఆర్టీసీ సిబ్బందితో వాగ్వాదానికి దిగొద్దని కోరారు. దసరా సందర్భంగా నగరంలోని ప్రజలు తమ తమ సొంతూళ్లకు పయనం అవుతున్నారు. ఇప్పటికే స్కూళ్లు, కాలేజీలకు హాలిడేస్ ప్రకటించింది తెలంగాణ ప్రభుత్వం. దీంతో హైదరాబాద్‌లో హాస్టళ్లలో ఉండి చదువుకునే కాలేజీ విద్యార్థులంతా ఊరు బాట పట్టారు. పెద్దలు సైతం తమ తమ సొంతూళ్లకు పయనమవుతుండటంతో ఆర్టీసీ బస్టాండ్‌లన్నీ ప్రయాణికులతో కిటకిటలాడు తున్నాయి. బస్సుల్లో విపరీతమైన రద్దీ ఉంటుంది. ఇప్పటికే ప్రయాణికులకు సరిపడా బస్సులు లేవని ప్రయాణికులు ఆందోళనకు గురవుతున్నారు. మరో రెండు రోజులు పోతే.. ప్రయాణికుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో ఉంచుకుని.. మరిన్ని బస్సులను నడపాలని ఆర్టీసీ యాజమాన్యానికి ప్రయాణికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## 30 మేకలను దొంగిలించిన దొంగలు

### -కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు

**జనగామ,** తెలంగాణలో దసరా పండగ అంటేనే మందు, మాంసంతో ఎంజాయ్ చేస్తారు. అందరి ఇళ్లలో పండగ రోజు మటన్, మద్యం లేకుండా ఉండదు. పండగ కోసం అప్పు చేసి మరీ.. కొనుకుంటారు. ఇదిలా ఉంటే.. మార్కెట్‌లో ఈ సమయంలో మేకలకు, గొర్రెలకు డిమాండ్ ఎక్కువ. ఒక్కో మేక, గొర్రె మామలు సమయం కన్నా.. వెయ్యి రెండు వేలు ఎక్కువనే పలుకుతుంది. ఎంత డిమాండ్ ఉన్నా.. కొనకుండా మాత్రం ఉండరు. అమ్మకందారులైతే.. పండగ సీజన్ అదునుగా చూసి ఎక్కువ ధరకు అమ్ముతుంటారు. ఏదో విధంగా అయితే.. దసరా పండగ రోజు మాత్రం ఇంట్లో మటన్ కర్రీ ఉండాల్సిందే.. జనగామ జిల్లాలో దొంగలు హల్చల్ చేశారు. జిల్లా కేంద్రంలోని బీరప్ప గడ్డలో కెమిడి లక్ష్మయ్యకు చెందిన 30 మేకలను గుట్టుచప్పుడు కాకుండా కొట్టం నుండి అర్ధరాత్రి గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారు. పండగ సమయంలో జిల్లాలో మేకల దొంగతనం కలకలం రేపుతున్నాయి. ఈ ఘటనపై బాధితుడు లక్ష్మయ్య పోలీసు స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. సుమారు నాలుగు లక్షల రూపాయల వరకు వాటి విలువ ఉంటుందని ఆవేదన చేందుతున్నాడు. కాగా.. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దొంగలను వెతికే పనిలో ఉన్నారు.

# బిజినెస్

## పండుగల వేళ ధరల కుతకుత..
## ఆర్‌బీఐ నిర్ణయంతో తగ్గని ఈఎంఐల భారం..!



ద్రవ్యోల్బణం పెరుగుతూ వస్తున్నది. ఓ వైపు దసరా, దీపావళి పండుగల నేపథ్యంలో నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరుగుతున్నాయి. మరో వైపు రిజర్వ్ బ్యాంక్ సైతం వరుసగా పదోసారి రెపోరేటును యథావిధిగా కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. దీంతో పెరిగిన గృహ రుణాల రేట్లను ఇప్పట్లో తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ఇజ్రాయెల్ ఇరాన్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం, దేశీయ ద్రవ్యోల్బణం రేట్లను దృష్టిలో పెట్టుకొని రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన కమిటీ నిర్ణయం తీసుకున్నట్లుగా అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం కూరగాయలు, పప్పులు, నూనెలు, మసాలాల వరకు అన్నింటి ధర భారీగానే పలుకుతున్నాయి.టమాటా రిటైల్ మార్కెట్‌లో కిలో రూ.100 నుంచి రూ.120 వరకు విక్రయిస్తున్నారు. బంగాళదుంప దిగుబడి మార్కెట్‌లకు చేరుతున్నా ధర మాత్రం తగ్గడం లేదు. కిలో ఆలుగడ్డలు రూ.30 నుంచి రూ.40 వరకు పలుకుతున్నది. పప్పుల ధరలు కిలోకు రూ.160 నుంచి రూ.180 వరకు ఉన్నది. కిలో పిండి రూ.35 నుంచి రూ.40 వరకు పెరిగింది. దీంతో వంటిల్లుపై భారీగా ప్రభావం పడుతున్నది. జనం సంపాదనలో అధిక భాగం తినేందుకే ఖర్చు చేయాల్సి వస్తున్నది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం అరికట్టేందుకు ఫిబ్రవరి 2023లో రిజర్వ్ బ్యాంక్ రెపోరేటును 6.50శాతానికి పెంచింది. అప్పటి నుంచి రుణాలపై వడ్డీ భారం పెరిగింది. ప్రతినెలా రూ.2వేల నుంచి రూ.10వేల వరకు అదనంగా చెల్లించాల్సిన పరిస్థితి ఎదురైంది. గృహ రుణాలు జారీ చేసే బ్యాంకులు సైతం ఈఎంఐని పెంచాయి. అదే రేటుతో 20 సంవత్సరాలు ఉన్న ఈఎంఐని 25 నుంచి 27 సంవత్సరాలకు పెంచాయి. దీంతో రెపోరేటు కారణంగా రుణ గ్రహీతలు పెద్ద ఎత్తున బ్యాంకులకు ఈఎంఐలు చెల్లించడానికే సంపాదన సరిపోతున్నది. రిజర్వ్ బ్యాంక్ రెపోరేట్లను తగ్గిస్తేనే బ్యాంకులు వడ్డీరేట్ల నుంచి జనానికి ఉపశమనం కలిగే అవకాశం ఉన్నది. ఇజ్రాయెల్ %-% ఇరాన్ సంక్షోభం దృష్ట్యా ద్రవ్యోల్బణం సైతం తగ్గే అవకాశాలు కనిపించడం లేదు. ద్రవ్యోల్బణం అదుపులో ఉంచేందుకు ఆర్‌బీఐ రెపోరేటును ఎక్కువగా ఉండేలా చూసుకుంటుందని ఆర్థిక నిపుణులు పేర్కొంటున్నారు. ఆర్‌బీఐ నిర్ణయంతో సాధారణ ప్రజలే ఇబ్బందులకు గురయ్యే అవకాశం ఉంటుంది.

# యూపీఐ యూజర్లకు ఆర్‌బీఐ గుడ్‌న్యూస్..
## యూపీఐ లైట్ లిమిట్ భారీగా పెంపు..!

యూపీఐ యూజర్లకు ఆర్‌బీఐ శుభవార్త చెప్పింది. . యూపీఐ 123Pay లావాదేవీల పరిమితిని రూ.5వేల నుంచి రూ.10వేలకు, యూపీఐ వాలెట్ లిమిట్‌ను రూ.2వేల నుంచి రూ.5వేలకు పెంచుతున్నట్లు ఆర్‌బీఐ గవర్నర్ శక్తికాంత దాస్ బుధవారం ప్రకటించారు. ఎంపీసీ సమావేశం అనంతరం శక్తికాంత దాస్ మాట్లాడారు. డిజిటల్ చెల్లింపులను పెంచడం, చిన్న లావాదేవీలపై యూపీఐ లైట్‌ని ఉపయోగించే వారికి సౌకర్యాలను విస్తరించడమే పరిమితి పెంచడానికి ప్రధాన లక్ష్యమన్నారు.డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుందని మార్కెట్ వర్గాలు సైతం పేర్కొంటున్నాయి. కోటక్ సెక్యూరిటీస్ ప్రకారం.. వినియోగదారులకు కోసం ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకుందని.. యూజర్లు స్వాగతించాలన్నారు. డిజిటల్ చెల్లింపుల ప్రయోజనాన్ని పెంచడం, చిన్న లావాదేవీల కోసం యూపీఐ లైట్ వాలెట్‌ని ఉపయోగించే . యూపీఐ లైట్ వాలెట్‌ను ఉపయోగించే వారికి మరింత సౌకర్యాన్ని




అందించడం ప్రధాన లక్ష్యం. ఇది డిజిటల్ లావాదేవీల ప్రక్రియను మరింత వేగవంతం చేస్తుందని పేర్కొంది. యూపీఐ లైట్ వాలెట్ పరిమితిని రూ.2వేల నుంచి రూ.5 వేలకు పెంచడంతో చిన్నపాటి విలువైన లావాదేవీలు సులభతరం కానున్నాయి. యూపీఐ లైట్ అకౌంట్‌లో యాడ్ చేసుకోవచ్చు. ప్రతి లావాదేవీకి బ్యాంక్ సర్వర్ నుంచి యాక్సెస్ లేకుండానే చెల్లింపులు చేసేలా సులభతరం కానున్నది. రోజువారీ చెల్లింపులను సులభతరం చేయనున్నది. . యూపీఐ 123Pay లావాదేవీల కోసం నాలుగు పద్ధతులను అందించనున్నది. యూపీఐ 123పే అనేది ఏకీకృత చెల్లింపుల ఇంటర్‌ఫేస్‌ను సురక్షితమైన పద్ధతిలో ఉపయోగిస్తుంటారు. ఫీచర్ ఫోన్ వినియోగదారుల కోసం తక్షణ చెల్లింపుల వ్యవస్థ. యూపీఐ 123 Pay ద్వారా, ఫీచర్ ఫోన్ వినియోగదారులు ఐవీఆర్ (ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్) నంబర్స్, ఫీచర్ ఫోన్‌లలో యాప్ ఫంక్షనాలిటీ, మిస్డ్ కాల్ ఆధారిత విధానం, సౌండ్ ఆధారిత సిస్టమ్‌కి కాల్ చేయడం ద్వారా లావాదేవీలు జరిపే సదుపాయం ఉన్నది. ప్రస్తుతం 12 భాషల్లో అందుబాటులో ఉన్నది. యూపీఐ లైట్ ఎం-పిన్ ఎంటర్ చేయాల్సిన అవసరం లేకుండానే యూపీఐ పేమెంట్స్ చేసేందుకు యూపీఐ లైట్ సేవలు ఉపయోగపడనున్నాయి.

# త్వరలో భారత్ మార్కెట్లో శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ లాంచింగ్..

దక్షిణ కొరియా ఎలక్ట్రానిక్స్ దిగ్గజం శాంసంగ్ తన మిడ్ రేంజ్ శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ త్వరలో భారత్ మార్కెట్లో ఆవిష్కరించనున్నది. ఇటీవలే గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించిన శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ బ్లూ బ్లాక్, గోల్డ్, లైట్ గ్రీన్ రంగుల్లో లభిస్తుందని తెలుస్తోంది. ఆరేండ్ల పాటు సెక్యూరిటీ, ఆరేండ్ల పాటు ఓఎస్ అప్ డేట్స్ అందిస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 4 జీబీ ర్యామ్ విత్ 128 జీబీ స్టోరేజీ వేరియంట్ సుమారు రూ.23 వేలు (249 యూరోలు) పలుకుతుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ మీడియాటెక్ డైమెన్సిటీ 6300 సూపర్ అమోలెడ్ స్క్రీన్, ట్రిపుల్ రేర్ కెమెరా యూనిట్ విత్ అల్ట్రా వైడ్ లెన్స్ ఉంటుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ ఎక్స్ నోస్ 1330 ఎస్వోసీ చిప్ సెట్ తో గ్లోబల్ మార్కెట్లో ఆవిష్కరించారు. 90 హెర్ట్జ్ రీఫ్రెష్



రేటుతోపాటు 6.5 అంగుళాల ఫుల్ హెచ్డీం (1080ఐ2340 పిక్సెల్స్) సూపర్ అమోలెడ్ స్క్రీన్ కలిగి ఉంటుంది. ఆండ్రాయిడ్ 14 బేస్డ్ వన్ యూఐ 6.1 ఓఎస్ పై పని చేస్తుంది. శాంసంగ్ గెలాక్సీ ఏ16 5జీ ఫోన్ 50-మెగా పిక్సెల్ ప్రైమరీ సెన్సర్ కెమెరా, 5-మెగా పిక్సెల్ సెన్సర్ విత్ అల్ట్రావైడ్ లెన్స్ కెమెరా, 2-మెగా పిక్సెల్ మాక్రో కెమెరా, సెల్ఫీలూ వీడియో కాల్స్ కోసం 13 మెగా పిక్సెల్ సెన్సర్ కెమెరా ఉంటాయి. 25 వాట్ల వైర్డ్ ఫాస్ట్ చార్జింగ్ మద్దతుతో 5000 ఎంఏహెచ్ కెపాసిటీ గల బ్యాటరీ ఉంటుంది. డ్యుయల్ 5జీ, ఎన్ఎఫ్సీ, జీపీఎస్, బ్లూటూత్ 5.3, వై-ఫై, యూఎస్బీ టైప్ సీ కనెక్టివిటీ కలిగి ఉంటుంది.

# ఐసీసీ నుంచి ఊహించని గిఫ్ట్ పట్టేసిన హార్దిక్ పాండ్యా

ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. ఐసీసీ కొత్త ర్యాంకింగ్స్ జాబితాను విడుదల చేసింది. తాజా ర్యాంకింగ్స్‌లో టీమిండియా ఆటగాళ్లు ఊహించని సర్‌ప్రైజ్ పొందారు. బంగ్లాదేశ్‌తో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన చేసిన హార్దిక్ పాండ్యా ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో దూసుకొచ్చాడు. బంగ్లాతో జరిగిన తొలి టీ20 మ్యాచ్‌లో 39 పరుగులతో విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడిన హార్దిక్.. బౌలింగ్‌లోనూ 1 వికెట్ తీయగలిగాడు. తన ఆటతో జట్టుకు విజయాన్ని అందించిన పాండ్యా.. ప్రస్తుతం టీ20 ఆల్ రౌండర్ ర్యాంకింగ్స్ జాబితాలో 4 స్థానాలు ఎగబాకి 3వ ర్యాంక్‌ను కైవసం చేసుకున్నాడు. బంగ్లాదేశ్‌తో జరిగే మిగిలిన రెండు మ్యాచ్‌ల్లోనూ హార్దిక్ తన ప్రదర్శనను కొనసాగిస్తే నంబర్ 1గా నిలిచే అవకాశం ఉంది. హార్దిక్ 216 రేటింగ్ పాయింట్లతో




మూడో స్థానంలో ఉండగా, ఇంగ్లండ్‌కు చెందిన లియామ్ లివింగ్‌స్టన్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు. ఆయనతో పాటు నేపాల్‌కు చెందిన దీపేంద్ర సింగ్ ఐరీ రెండో స్థానంలో ఉన్నారు. దానికితోడు బంగ్లాదేశ్‌తో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో రవీంద్ర జడేజా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. దానిని సద్వినియోగం చేసుకున్న జడేజా టెస్టు ఆల్‌రౌండర్ల ర్యాంకింగ్స్‌లో నంబర్‌వన్‌గా కొనసాగుతున్నాడు. 468 రేటింగ్ పాయింట్లతో జడేజా మొదటి స్థానంలో ఉండగా, 358 రేటింగ్ పాయింట్లతో ఆర్ అశ్విన్ రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అలాగే, బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్ట్ సిరీస్‌లో అద్భుతమైన బౌలింగ్ ప్రదర్శన చేసిన ఫాస్ట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా, ఐసీసీ టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో కూడా చాలా ప్రయోజనం పొందాడు, ప్రస్తుతం, బుమ్రా 870 రేటింగ్ పాయింట్లతో టెస్ట్ బౌలర్ ర్యాంకింగ్స్‌లో మొదటి స్థానంలో ఉన్నాడు. అతనితో పాటు బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో అద్భుత బ్యాటింగ్ ప్రదర్శన కనబరిచిన యశస్వి జైస్వాల్ ఐసీసీ టెస్టు బ్యాట్స్‌మెన్ ర్యాంకింగ్స్‌లో 2 స్థానాలు ఎగబాకాడు. ప్రస్తుతం జైస్వాల్ 792 రేటింగ్ పాయింట్లతో మూడో స్థానంలో కొనసాగుతున్నాడు.

# అభిమాని కోసం కారు ఆపిన రోహిత్

టీమిండియా కెప్టెన్ రోహిత్ శర్మ మరోసారి తన మంచి మనసు చాటుకున్నాడు. ముంబైలోని ఓ సిగ్నల్ వద్ద అభిమానికి సెల్ఫీ ఇచ్చాడు. అంతేకాదు షేక్ హ్యాండ్ ఇచ్చి.. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వైరలవుతోంది. 'హిట్‌మ్యాన్ గ్రేట్', 'రోహిత్ సూపర్' అంటూ ఫాన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇటీవల బంగ్లాదేశ్ టెస్టు సిరీస్‌లో ఆడిన రోహిత్ శర్మ.. న్యూజిలాండ్‌తో మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌కు సిద్ధమవుతున్నాడు. అక్టోబర్ 16 నుంచి బెంగళూరులో జరగనున్న తొలి టెస్టు కోసం రోహిత్ ప్రాక్టీస్ చేస్తున్నాడు. ప్రాక్టీస్ చేసేందుకు రోహిత్ తన లంబోర్ఘిని కారులో ముంబైలోని జియో పార్క్ స్టేడియంకు వెళ్తుండగా ఓ సిగ్నల్ వద్ద ఆగాడు. ఆ సమయంలో హిట్‌మ్యాన్‌ను చూసిన ఓ లేడి ఫ్యాన్.. కారు వద్దకు పరిగెత్తుకుంటూ వెళ్ళింది. సెల్ఫీ అడగ్గానే



రోహిత్ ఫోటోకు ఫోజు ఇచ్చాడు. ఈ రోజు తన బర్త్‌డే అని ఆమె చెప్పగా.. షేక్ హ్యాండ్ ఇచ్చి విషెష్ తెలియజేశాడు. దాంతో ఆ అమ్మాయి సంతోషపడిపోయింది.

# స్పోర్ట్స్

## భారత్‌తో టెస్టు సిరీస్‌కు జట్టును ప్రకటించిన న్యూజిలాండ్




ప్రస్తుతం స్వదేశంలో బంగ్లాదేశ్‌తో భారత్ టీ20 సిరీస్ ఆడుతోంది. అక్టోబర్ 12న చివరి టీ20 జరగనుంది. ఇక సొంతగడ్డపై అక్టోబర్ 16 నుంచి న్యూజిలాండ్‌తో రోహిత్ సేన టెస్టు సిరీస్ ఆడనుంది. మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్ కొసం న్యూజిలాండ్ క్రికెట్ బోర్డు 17 మందితో కూడిన జట్టును ప్రకటించింది. టామ్ లాథమ్ నేతృత్వంలోని కివీస్ జట్టు త్వరలోనే భారత్ చేరుకోనుంది. ఈ సిరీస్ కోసం బీసీసీఐ జట్టును ప్రకటించాల్సి ఉంది. స్టార్ బ్యాటర్ కేన్ విలియమ్సన్ గాయం కారణంగా భారత్‌తో మొదటి టెస్టుకు దూరమయ్యాడు. ఇటీవల శ్రీలంకతో జరిగిన రెండవ టెస్టులో కేన్ మామ గజ్జల్లో గాయం అయింది. రెండో టెస్టుకు అతడు అందుబాటులో ఉంటాడు. ప్రస్తుతం పునరావాసం పొందుతున్న కేన్.. భారత్‌కు ఆలస్యంగా రానున్నాడు. అతడి స్థానములో మార్క్ చాప్‌మన్‌ను (మొదటి టెస్టు కోసం) ఎంపిక చేశారు. మైఖేల్ బ్రేస్‌వెల్ మొదటి టెస్ట్ ఆడిన అనంతరం స్వదేశం వెళ్లిపోనున్నాడు. సిరీస్‌లోని మిగిలిన మ్యాచ్‌లకు అతని స్థానంలో ఇష్ సోధిని సెలెక్ట్ చేశారు.

న్యూజిలాండ్ జట్టు: టామ్ లాథమ్ (కెప్టెన్), టామ్ బ్లండెల్ (కీపర్), మైఖేల్ బ్రేస్‌వెల్, మార్క్ చాప్‌మన్, డెవాన్ కాన్వే, మాట్ హెన్రీ, డారిల్ మిచెల్, విల్ ఓరూర్క్, అజాజ్ పటేల్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ సాంట్నర్, బెన్ సియర్స్, ఇష్ సోధి, టిమ్ సౌథీ, కేన్ విలియమ్సన్, విల్ యంగ్.

MOVIES TIME

గురువారం10, అక్టోబర్ 2024

తరంగాలు
Tharangalu Daily News Paper



# యానిమల్‌తో ప్రశంసలు విమర్శలూ ఎదుర్కొన్నా

## నటి తృప్తి డిమ్రి వెల్లడి

యానిమల్' మూవీతో ఒక్కసారిగా ఫేమ్ సొంతం చేసుకున్ననటి త్రిప్తి డిమ్రి ఆ సినిమా తర్వాత ఆమెకు బాలీవుడ్‌లో వరుస అవకాశాలు దక్కాయి. తన తదుపరి చిత్రం 'విక్కీ విద్య కా వో వాలా వీడియో' ప్రమోషన్స్‌లో భాగంగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ఆమె.. 'యానిమల్' తర్వాత తాను ఎదుర్కొన్న సవాళ్ల గురించి మాట్లాడారు. ఆ సినిమా వల్ల ఫేమ్ మాత్రమే కాదు విపరీతమైన విమర్శలు చూశానని అన్నారు. యానిమల్' విడుదలయ్యాక ఎన్నో విమర్శలు ఎదుర్కొన్నా. జోయాగా యాక్ట్ చేసినందుకు నన్ను చాలామంది తిట్టారు. సోషల్‌మీడియా వేదికగా పలువురు నెటిజన్లు అసభ్యంగా ట్రోల్ చేశారు. వాటిని ఎలా తట్టుకోవాలో అర్థం కాలేదు. అలాంటి విమర్శలు ఎదుర్కొంటానని ఎప్పుడూ అనుకోలేదు. ఎంతో బాధపడ్డా. మానసికంగా ఆవేదనకు గురయ్యా. దానినుంచి బయటకు రావడం కోసం మూడు రోజుల పాటు ఏడుస్తూనే ఉన్నా. దానివల్ల బాధ కాస్త తగ్గింది. మనసు శాంతించింది. ఆ సమయంలో నా సోదరి ఎంతో సపోర్ట్‌గా నిలిచింది. నువ్వు ఏం చేశావో నీకు తెలుసు. కాబట్టి ఇతరుల మాటలు పట్టించుకోకు అని ధైర్యం చెప్పిందని తెలిపారు. రణ్‌బీర్ కపూర్, రష్మిక జంటగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వం వహించిన చిత్రం 'యానిమల్'. యాక్షన్ డ్రామా ఫిల్మ్‌గా ఇది తెరకెక్కింది. జోయాగా అలరించారు త్రిప్తి డిమ్రి. కథలో భాగంగా ఆమెపై కొన్ని ఇంటిమేట్ సీన్స్ చిత్రీకరించారు. ఆ సీన్స్‌పై పలువురు అభ్యంతరం వ్యక్తంచేసిన విషయం తెలిసిందే. ఈ సినిమా తర్వాత త్రిప్తికి దేశవ్యాప్తంగా అభిమానులు ఏర్పడ్డారు. 'నేషనల్ క్రష్' అని ట్యాగ్ ఇచ్చారు. అభిమానులు చూపిస్తోన్న ప్రేమపై గతంలో ఓ సందర్భంలో మాట్లాడారామె. 'బాలీవుడ్‌లో కెరీర్ మొదలుపెట్టి దాదాపు ఏడేళ్లు అయ్యింది. అందుకు సంతోషంగా ఉన్నా. గొప్ప నటీనటులు, దర్శకులతో వర్క్ చేస్తానని కెరీర్ ఆరంభంలో ఎప్పుడూ అనుకోలేదు. 'లైలా మజ్ను' తర్వాత నటనలో శిక్షణ తీసుకొన్నా. ప్రేక్షకులు నా నటనతో కనెక్ట్ అవుతున్నారని చెప్పారు.




# జనక అయితే గనక రిలీజ్ ట్రైలర్ విడుదల

టాలీవుడ్ కుర్ర హీరో సుహాస్ ఫుల్ ఫామ్‌లో దూసుకుపోతున్నాడు. ఈ ఏడాది ఇప్పటికే అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్, ప్రసన్న వదనం, శ్రీరంగ నీతులు, గొర్రె పురాణం అంటూ ప్రేక్షకుల ముందుకు వచ్చి విజయాలను అందుకున్న ఈ యువ నటుడు ఇప్పుడు మళ్లీ ఒక కొత్త స్టోరీతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నాడు. సుహాస్ కథానాయకుడిగా రూపొందుతోన్న తాజా చిత్రం 'జనక అయితే గనక' సినిమాకు సందీప్‌రెడ్డి బండ్ల దర్శకత్వం వహిస్తుండగా.. బలగం, లవ్‌మీ వంటి విభిన్న తరహా సినిమాల తర్వాత దిల్‌రాజు ప్రొడక్షన్స్ పతాకంపై హర్షిత్‌రెడ్డి, హన్షిత నిర్మిస్తున్నారు. ఈ సినిమా దసరా కానుకగా అక్టోబర్ 12న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా రిలీజ్ ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ ట్రైలర్ చూస్తే.. ఎల్‌కేజీ, యూకేజీలకే లక్షలు వసూలు చేస్తున్న ఈ కాలంలో ఒక మిడిల్ క్లాస్ యువకుడు(సుహాస్) తనకు పిల్లలు పుడితే వారిని ఎలా పెంచాలి, ఎలా చదివించాలి అనే కాన్సెప్ట్‌తో ఈ సినిమా రాబోతుంది. ఈ కాలంలో పిల్లలను పెంచడం కష్టమని పిల్లలు వద్దనుకుంటున్నా సుహాస్‌కు సడన్‌గా తన భార్య గర్భవతి అంటూ షాక్ ఇస్తుంది. అయితే తాను వాడిన కండోమ్ వలనే ఇలా అయ్యిందంటూ నాసిరకం కండోమ్‌లను సప్లయ్ చేస్తున్న కంపెనీపై కేసు పెడతాడు. అయితే ఈ కేసు సుహాస్ జీవితంలో ఎలాంటి మలుపు తీసుకుంది. చివరకు తాను కండోమ్ కంపెనీపై పెట్టిన కేసు గెలిచాడా అనేది తెలియాలంటే సినిమా చూడాల్సిందే. ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా రాబోతున్న ఈ సినిమాలో సుహాస్‌తో పాటు, సంగీత్, వేన్నెల కిషోర్, రాజేంద్ర ప్రసాద్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు.


# వార్-2లో విలన్‌గా ఎన్టీఆర్

తారక్ లేటెస్ట్ ఫిల్మ్ 'దేవర' హిట్టవ్వడంతో ఆయన మరింత జోష్‌లో సినిమాలు చేస్తున్నారు. ప్రస్తుతం ఆయన ప్రశాంత్ నీల్ ఎన్‌టిఆర్31తో పాటు యశ్ రాజ్ ఫిల్మ్స్‌ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్ లోని వార్ 2 సినిమాలో పనిచేస్తున్నాడు. బాలీవుడ్ స్టార్ హీరో హృతిక్ రోషన్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రంలో ఎన్టీయార్ విలన్‌గా నటిస్తున్నారు. ఈ సినిమాలో తారక్ –హృతిక్ రోషన్‌కు మధ్యలో భారీ యాక్షన్ ప్యాక్‌డ్ సీక్వెన్సెస్ ప్లాన్ చేస్తున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌కి సంబంధించిన ఓ అప్డేట్ బయటకొచ్చింది.. స్పై యూనివర్స్‌లో భాగంగా నిర్మిస్తున్న ఈ ఫిల్మ్ షూటింగ్ శరవేగంగా కొనసాగుతోంది. ఇప్పటికే సినిమా మేజర్ పోర్షన్ షూటింగ్ పూర్తయింది. ఎన్టీయార్, హృతిక్ రోషన్ మధ్య జరగనున్న యాక్షన్ ప్యాక్‌డ్ క్లైమాక్స్ ఒక్కటి ఇంకా బాకీ ఉంది. దీంతో వచ్చే ఏడాది నవంబర్‌లో ఈ పార్ట్‌ని చిత్రీకరించడానికి సినీ యూనిట్ సిద్ధమైంది. ప్రత్యేకమైన డైట్‌ని పాటిస్తూ ఇద్దరు హీరోలు కండలు తిరిగిన శరీరాన్ని సిద్ధం చేసుకుంటున్నారు. అలాగే వీరిద్దరి మధ్య 'హ్యాండ్ టూ హ్యాండ్' ఫైట్ సీక్వెన్సెస్ కూడా ఉండనున్నాయట. ఆర్‌ఆర్‌ఆర్ సినిమా తర్వాత గ్లోబల్ స్టార్ అవతారమెత్తిన తారక్‌కి ఇది బాలీవుడ్ డెబ్యూ కావడం విశేషం. అసాధారణమైన యాక్టింగ్, పవర్ ఫుల్ డైలాగ్ డిక్షన్, స్టైలిష్ డ్యాన్సులతో సకలవల్లభుడి గా తెలుగు ప్రేక్షకులకు మాత్రమే పరిమితమైన తారక్ ని బాలీవుడ్ తొలిసారి విట్ నెస్ చేయబోతుంది. డైరెక్టర్ ఆయాన్ ముఖర్జీ ఎన్టీయార్‌ని ఎలా ఉపయోగించుకొన్నాడని సర్వత్రా ఆసక్తి నెలకొంది. వైఆర్‌ఎఫ్ స్పై యూనివర్స్‌లో భాగంగా దర్శక నిర్మాత ఆదిత్యా చోప్రా ఇప్పటికే ఏక్తా టైగర్, టైగర్ జిందా హై, వార్, పఠాన్ సినిమాలని ఇన్‌క్లూడ్ చేశాడు. ఫ్యూచర్‌లో టైగర్ 3, ఆల్ఫా, పఠాన్ 2, టైగర్ వర్సెస్ పఠాన్ చిత్రాలను ప్లాన్ చేస్తున్నాడు.



# త్వరలోనే బాహుబలి పెళ్లి...!

బాహుబలి ఫ్రాంఛైజీతో గ్లోబల్ స్టార్‌గా మారిన ప్రభాస్ ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అభిమానులను ఎంటర్‌టైన్ చేసే పనిలో ఫుల్ బిజీగా ఉన్నాడని తెలిసిందే. టాలీవుడ్ మోస్ట్ ఎలిజిబుల్ బ్యాచ్‌లర్ ఎవరంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా ప్రభాస్ పేరు చెప్పేస్తారు. ఇంతకీ స్టార్ యాక్టర్ ఎప్పుడు పెండ్లి పీటలెక్కబోతున్నాడన్నది మాత్రం ప్రశ్నగానే మిగిలిపోతుంది. త్వరలోనే వెడ్డింగ్ అంటూ నెట్టింట వార్తలు హల్ చల్ చేస్తున్నా.. దీనిపై అధికారికంగా క్లారిటీ రావడం లేదు. అయితే తమ ఫేవరేట్ హీరో ఎప్పుడు ఓ ఇంటివాడు కాబోతున్నాడన్న దానిపై ఆసక్తికర వార్త తెరపైకి వచ్చింది. ప్రభాస్ పెద్దమ్మ శ్యామలాదేవి ఇటీవలే విజయవాడలోని కనకదుర్గ ఆలయాన్ని సందర్శించింది. ఈ సందర్భంగా ఆమె మీడియాతో చిట్ చాట్ చేస్తూ.. పెండ్లిపై నెలకొన్న ట్విస్ట్‌కు ఫుల్ స్టాప్ పెట్టేసింది. అభిమానులు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ప్రభాస్ వెడ్డింగ్ అనౌన్స్‌మెంట్ త్వరలోనే ఉంటుంని చెప్పింది శ్యామలా దేవి. అయితే ఇంతకీ ఎవరా అమ్మాయనేది మాత్రం చెప్పలేదు. ప్రభాస్ ప్రస్తుతం కల్కి 2898 ఏడీ సీక్వెల్, సలార్ 2, రాజా సాబ్ సినిమాలతో బిజీగా ఉన్నాడు. ఇవే కాకుండా స్పిరిట్, కన్నప్ప, ఫౌజీ చిత్రాలు కూడా ప్రభాస్ ఖాతాలో ఉన్నాయి. మరి ప్రభాస్ నుంచి పెండ్లి ప్రకటన ఎప్పుడుంటుందనేది సర్వత్రా ఆసక్తిగా మారింది.





# ఆ దర్శకుడు ఒక అమ్మాయిని మోసం చేసి గర్భవతిని చేశాడు

టాలీవుడ్ నటి పూనం కౌర్ మరో సంచలన పోస్ట్ పెట్టింది. టాలీవుడ్‌లోని ఒక దర్శకుడు ఒక అమ్మాయిని అవకాశలు ఇస్తానని మోసం చేసి గర్భవతిని చేశాడు అంటూ పూనమ్ కౌర్ సంచలన వ్యాఖ్యలు చేసింది.నటి పూనం కౌర్ గురించి ప్రత్యేక పరిచయం అవసరం లేదు. తెలుగులో చేసింది కొన్ని సినిమాలే అయినా ఈ పంజాబీ బ్యూటీ కి తెలుగులో మంచి గుర్తింపు ఉంది అని చెప్పవచ్చు. అయితే ఈ భామ ఈ మధ్య వరుసగా దర్శకుడు త్రివిక్రమ్‌తో పాటు పవన్ కళ్యాణ్ లను విమర్శిస్తూ పోస్ట్‌లు పెడుతున్న విషయం తెలిసిందే. త్రివిక్రమ్ ఎలాంటి వాడో, ఆయన చెడు స్వభావం ఎంటో నాకు తెలుసు. ఇతరుల జీవితాలను త్రివిక్రమ్ నాశనం చేస్తారు. అంటూ అప్పట్లో సంచలన వ్యాఖ్యలు చేసింది. అయితే ఈ వ్యాఖ్యలపై ప్రముఖ నిర్మాత చిట్టి బాబుపై ఆగ్రహం వ్యక్తం చేసిన విషయం తెలిసిందే. పూనమ్‌కి పిచ్చి పట్టింది అందుకే ఇలా మాట్లాడుతుంది. ఆమెకు ఏమైనా జరిగివుంటే ఫిలిం ఛాంబర్ లో వచ్చి ఫిర్యాదు చేయాలి కానీ ఇలా లేనిపోని కామెంట్లు చేయడం ఎందుకు అంటూ చిట్టిబాబు ఆగ్రహం వ్యక్తం చేశాడు.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**